AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
గురువారం 12, జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 223 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure



# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కేసీఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కేసీఆర్

వివరాలు 2లో..

# తెలంగాణ ప్రగతికి అడ్డంకిగా కిషన్‌రెడ్డి



- కేసీఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్‌లోకి రానివ్వను
- కాళేశ్వరంపై అసలు విషయాలు బయటపెడతా
- తెలంగాణకు ప్రథమ శత్రువు కేసీఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్‌రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్ వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

వివరాలు 2లో..

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడ తానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు.



# పదవుల కన్నా ప్రజలే ముఖ్యం

మంత్రి పదవి రాకపోవడంపై నిరసనలు

2

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ

# పెద్ద స్కామ్‌లు

4




ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి



# యశోదాలో పల్లాకు కేసీఆర్ పరామర్శ

వివరాలు 2లో..



# అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

4


## పరిశ్రమలు రాకుండా

# మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు: శ్రీధర్ బాబు



4



# దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

4

## ముగ్గురు కొత్త మంత్రులకు

# శాఖల కేటాయింపు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలు కేటాయించారు. సిఎం రేవంత్ ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు.. అలాగే వాకాటి శ్రీహరికి పశు సంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు- సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు
అడ్లూరికి సంక్షేమం...
శ్రీహరికి క్రీడలు, యువజనం







# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

**వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం**

**త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు**

**వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు**

**ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత**

**50 నిముషాల పాటు కేసీఆర్‌ను విచారించిన కమిషన్**

**ఓపెన్ కోర్టు కాకుండా ఇందోర్‌లో విచారణ**

**కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కేసీఆర్**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**


క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు. విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు– కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు– వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్లుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు–, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ ఆనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# యశోదాలో పల్లాకు కేసీఆర్ పరామర్శ

**విచారణ అనంతరం నేరుగా ఆస్పత్రికి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు. కాలు జారి కిందపడటంతో గాయపడి సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో పల్లా చికిత్స పొందుతున్నారు. భారాస నేతలతో కలిసి యశోద ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్‌తో పాటు– మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పలువురు భారాస నేతలు పల్లాను పరామర్శించిన వారిలో ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత కేసీఆర్ నేరుగా యశోదా ఆస్పత్రికి బయలుదేరి వెళ్లారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ పరామర్శించారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేటలోని ఫాంహౌస్‌కు వెళ్లారు. అయితే అక్కడ ప్రమాదవశాత్తు ఎమ్మెల్యే జారి పడ్డారు. ఈ క్రమంలో ఆయన తుంటి ఎముకలో గాయమైంది. వెంటనే ఆయనను హుటాహుటిన అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు.



# కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

**తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు**

**ఇరిగేషన్‌పై కేసీఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు**

**తెలంగాణ సాధించిన నేతగా..సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు**

**చరిత్రలో కేసీఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది**

**కేసీఆర్ దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం**

**విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేదు**

**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ–ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

# తెలంగాణ ప్రగతికి అడ్డంకిగా కిషన్ రెడ్డి

**తాను ఉన్నంత వరకు ఆ చర్చే ఉండదు**

**కాళేశ్వరంపై అసలు విషయాలు బయటపెడతా**

**తెలంగాణకు ప్రథమ శత్రువు కేసీఆర్ కుటుంబమే**

**తెలంగాణ అభివృద్ధికి కిషన్‌రెడ్డి ప్రధాన అడ్డంకి**

**హైదరాబాద్ వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు**

**మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు– తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# పదవుల కన్నా ప్రజలే ముఖ్యం

**రాజగోపాల్‌రెడ్డి అభిమానుల ఆందోళన**

**మంత్రి పదవి రాకపోవడంపై నిరసనలు**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. కావాలనే పదవి రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో చండూరులో ఇద్దరు యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే.. తాము వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకేస్తామంటూ వారు బెదిరించారు. దీంతో స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని.. వారిని కిందకు దింపేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు తనకు మంత్రి పదవి రాకపోవడంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. కొత్తగా మంత్రి పదవులు పొందిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. ఈ రోజు నేను మంత్రిగా లేక పోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పని చేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నానన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను ఇటీ–వల పునర్వ్యవస్థీకరించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కొత్త వారికి ఆ కేబినెట్‌లో చోటు కల్పించారు. అయితే ఈ కేబినెట్‌లో తమకు చోటు దక్కుతోందంటూ పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు ఆశించారు. కానీ వారికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో వారంతా తీవ్ర నిరాశ చెందారు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు– మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు.. సదరు ఆశావాహుల ఇళ్లకు వెళ్లి బుజ్జిగించిన సంగతి తెలిసిందే. ఇక ఈ జాబితాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఉన్నారు. ఆయన కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆయన్ని సైతం పార్టీ పెద్దలు బుజ్జగించినట్లు– సమాచారం. అదీకాక రేవంత్ రెడ్డి కేబినెట్‌లో పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణాల దృష్ట్యా వివిధ వర్గాల వారికి ఈ కేబినెట్‌లో చోటు– కల్పించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అందులోభాగంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురికి కేబినెట్‌లో చోటు– కల్పించింది. ఇంకోవైపు రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేయాల్సి ఉంది. వాటిని భవిష్యత్తులో భర్తీ చేసే అవకాశముందని పార్టీ వర్గాల్లో ఒక చర్చ అయితే నడుస్తోంది.

# సమయ పాలన పాటించని సిబ్బందిపై చర్యలు తప్పవు

## డీ.ఎం,హెచ్,ఓ. డా, సాంభశివరావు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

బుధవారం ఇల్లంద దమ్మన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాయపర్తి పరిధిలో వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంభశివరావు ఆకస్మికంగా పర్యటించారు. వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి డాక్టర్లకు,వైద్య సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. సీజనల్ కనుకూలంగా వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధుల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖానా డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి డిండి మండల ఉపాధ్యక్షులుగా మేళ్ల సాయికుమార్ ఎన్నిక,

**డిండి, అక్షిత ప్రతినిధి :**



భారతీయ జనతా పార్టీ డిండి మండల ఉపాధ్యక్షులుగా మేళ్ల సాయికుమార్ ముదిరాజ్ ను ఆ పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఏనుకున్నారు. ఈ సందర్భంగా మేళ్ల సాయికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో డిండి మండల ఉపాధ్యక్షులుగా నన్ను నియమించినందుకు పార్టీ కోసం,పార్టీ ఎదుగుదల కోసం కష్టపడి రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారమే లక్ష్యంగా కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరిం చినటువంటి రాష్ట్ర నాయకులకు,జిల్లా నాయకులకు,మండల నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## డిండి గ్రామంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి ఉత్సవాలు

**డిండి, అక్షిత ప్రతినిధి :**

తొలకరి చినుకులు పడి భూమి మెత్తబడిన తర్వాత వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు జరుపుకునే పండుగ ఏరువాక



పౌర్ణమి. ఇట్టి పండుగని డిండి పట్టణంలో గ్రామ రైతులు మొట్ట మొదటి సారిగా రైతు నేస్తం డిండి వారి ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా రైతులు పశువులను పూల దండలతో అలంకరించి కాడి, నాగలి పూజ చేసి భూమి పూజ నిర్వహించిన అనంతరం డిండి గ్రామ పుర విధుల గుండా ఎడ్ల బండ్లతో డబ్బు చప్పులతో మేళా తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామ పురోహితులతో స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ధరణి పూజ కార్యక్రమం నిర్వహించి రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు నేస్తం సభ్యులు భయ్యా మల్లయ్య యాదవ్, గౌడుగు తిరుపతయ్య, దుబ్బ రాకేష్ రెడ్డి,గౌడుగు రాజు, మాడ్గుల సైదులు, గుడి మల్లయ్య,గౌడుగు రాజు, ప్రవీణ్ రెడ్డి గుర్రంసురేష్, నల్లగంతుల రవి, సాయిబాబ వెంకటేష్, మూడవత్ కిషన్, మూడవత్ పర్వతాలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కేసారం గ్రామంలో కలెక్టర్ విస్తృత పర్యటన

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**





బుధవారం, సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామంలో చౌక దుకాణం, అంగన్వాడి కేంద్రం, పల్లెదవా ఖానలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలోని రైతు వేదికలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని 24వ నెంబర్ రేషన్ షాప్ ను కలెక్టర్ పరిశీలించారు. సన్న బియ్యం పంపిణీ వివరాలను డీలర్ గొర్ల గన్నారెడ్డిఅడిగితెలుసుకున్నారు. షాపులో మొత్తం 735 రేషన్ కార్డులు ఉన్నాయని డీలర్ కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉన్న 610 రేషన్ దుకాణాలకు 17,577 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ కొరకు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కేసారం గ్రామంలోని రైతు వేదికలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ దరఖాస్తుల స్వీకరణ కేంద్రం కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టంలో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూ సంబంధించి భూ సమస్యలనుపరిష్కరించేందుకు రెవెన్యూ సంస్థలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 20వ తేదీ వరకు కొనసాగే ఈ రెవెన్యూ సదస్సులలో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలను భూభారతి చట్టంద్వారాప రిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ భూభారతిలో అధికారులే రెవెన్యూ గ్రామాలకు వెళ్లి గ్రామ సభలు నిర్వహిస్తున్నారని ,సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. గతంలో ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్ వద్దకు వచ్చేవారిని ఈ కొత్త చట్టంలో తాసిల్దార్ వద్దనే ఎన్నో సమస్యలు పరిష్కరించే విధంగాచట్టంరూపొందించబడిందని కలెక్టర్ పేర్కొన్నారు. మీ సమస్యపై దరఖాస్తు ఇచ్చేటప్పుడు దాని సంబంధించిన పూర్తి వివరాలనుకూడాసమర్పించాలని కలెక్టర్ కోరారు. దరఖాస్తు ఇచ్చిన తర్వాత జరురుగా రసీదును తీసుకొని వెళ్లాలని రైతులకు కలెక్టర్ సూచించారు. రైతు సమస్యలపై విచారణ కొరకు గ్రామాలకు వచ్చిన రెవెన్యూ అధికారులను రైతులు పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో ఉన్న భూమి యొక్క పూర్తి వివరాలు పుస్తకాలలో ఉండేటట్లుగా భూభారతి తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతు సదస్సుకు వచ్చిన ఉప్పుల లింగయ్య సమస్యను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు . రైతు వేధికకు పక్కనే ఉన్న కేసారం సెకండ్ కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణుల సంఖ్య, బాలింతల సంఖ్య, పిల్లల వివరాలను అంగన్వాడి టీచర్ చింత సుధాదేవిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు వ్యాక్సినేషన్ వేస్తున్నారా లేదా అంగన్వాడి టీచర్ను అడిగారు, అంగన్వాడీ కేంద్రాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని మంచి అహ్లాదకరమైనవాతావరణంలో పిల్లలకు విద్యను అందించాలన్నారు, అనంతరం పల్లె దవాఖాన ను కలెక్టర్ తేజస్ ఆకస్మికంగా సందర్శించారు. మందుల రిజిస్టర్ను, హాజరు పట్టికను కలెక్టర్ పరిశీలించారు. గర్భిణీల వివరాలు ఏయన్ని రిజిస్టర్లలలో నమోదు చేశారా లేదా పరిశీలించారు. సకాలంలో మందులు , గర్భిణీలకు ఐరన్ టాబ్లెట్స్ వారు తీసుకోవలసిన ఆహార విషయాలను ,గర్భిణీలకు వివరించాలన్నారు. పల్లె దవాఖానాలోని సిబ్బంది సమయపాలనపా టించాలన్నారు. వైద్యసిబ్బంది ప్రజలకు సేవేధర్మంగావిధులునిర్వహించాలన్నారు. అన్ని రకాల మందులు స్టాక్వివరాలనుఅడిగితెలుసుకున్నారు. ఈ ఆకస్మిక పర్యటనలు కలెక్టర్ వెంట ఆర్డిఓ వేణుమాధవ్, తాసిల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ శ్రీధర్,పల్లెదవాఖానసూపర్వైజర్ విజయలక్ష్మి, ఐఎన్ఎం ఉపేంద్ర, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు

# బి.ఆర్.కె భవన్ వద్ద కేసీఆర్ మద్దతుగా శేరిలింగంపల్లి బి.ఆర్ఎస్ పార్టీనాయకులు.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కాళేశ్వరం కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించడానికి వస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కి సంఘీభావంగా ట్యాంక్ బండ్ వద్ద గల బి ఆర్ కే భవన్ కు చేరుకున్నారు కాళేశ్వరం కమిషన్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్, మిద్దెల మల్లారెడ్డి అద్వర్యంలో కెసిఆర్ కి మద్దతుగా వేలాది మంది శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి తరలి వెళ్లారు. మాట్లాడుతూ 14 సంవత్సరాలు ఉద్యమం చేసి సాధించిన తెలంగాణ మరి తొమ్మిదిన్నర సంవత్సరాలు అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ ను నెంబర్ వన్ గా నిలబెట్టిన మహా నాయకుడు కేసీఆర్ అలాంటి వారిని ఏదో లక్ష కోట్లు అవినీతి జరిగిందని లేనిపోని సొల్లు మాటలు చెప్పి, బట్ట కాల్చి మీద వేసి దోషి గా నిలబెట్టి విచారణకు పిలవడం చాలా దారుణం ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ కు ప్రజలు మద్దతు ఉన్న గొప్ప నాయకుడు ఆయనని ఎవ్వరూ ఏమి చెయ్యలేరు అని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలించడం చేతకాక. కేసీఆర్ బలపడు తున్నారు బి ఆర్ ఎస్ పార్టీ బలపడి మళ్ళీ అధికారం లో కీ వస్తుందని భయపడి ఇలాంటి కుటిల రాజకీయ నీతి నీ అనుసరిస్తున్నారు అని ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారు అని కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రం కీ శ్రీరామరక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్. బాబాయ్. శంకర్ నాయక్. సతీష్. రాజు ముదిరాజ్. అవినాష్ రెడ్డి. శ్రీనివాస్.. జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

## డిఎస్పి కె.రాజశేఖరరాజు





**మిర్యాలగూడ, జూన్ 11 అక్షిత ప్రతినిధి :**

విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని చదువుతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చని మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖరరాజు అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్ లోటస్ స్కూల్ లో నెల రోజులు విద్యార్థులకు వివిధ అంశాలపై నిర్వహించిన ఉచిత వేసవి శిబిరం ముగింపు సందర్భంగా సర్టిఫికెట్ల, జ్ఞాపికలను అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు ప్రకటించగానే కొంతమంది జల్సాలకు, ప్రయాణాలకు సమయం కేటాయించ కుండా శిబిరంలో నెల రోజులు గణితం, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, చేతి రాత, సీసీం, జావా పైథాన్ అంశాలపై శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. తొలుత విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, డిక్షనరీలు, ఎగ్జామ్ ప్యాడ్లను డిఎస్పి రాజశేఖర్రాజు అంద జేశారు. మే 10 నుండి జూన్ 10 వరకు ఉచిత శిక్షణ అందించామని ట్రస్టు వ్యవస్థాపకులు చైర్మన్ ముఫ్తీ ఉమర్ అఖిల్ ఖాస్మీ తెలిపారు. కార్యక్రమంలో లోటస్ ది స్కూలు చైర్మన్ వరప్రసాద్, సమ్మర్ క్యాంపు డైరెక్టర్ ఎజాజ్ హాష్మీ, గణిత బోధకులు ఎండీ.హఫీజ్, జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, ఎండి.అస్లామ్, ఎండి.రఫియుద్దీన్, టీచర్లు ఫౌజియా, లూసిడా, నాజియా, లు పాల్గొన్నారు.

# మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్ ను అందజేసిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో హాస్పటల్ లో చికిత్స పొందుతూ ఈ ఏడాది జనవరి 28వ తేదీన మరణించిన కానిస్టేబుల్ వెంకటరమణ కుటుంబానికి పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసిన 7లక్షల72వేల637రూపాయల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన కానిస్టేబుల్ భార్య వాణి అందజేశారు. ప్రస్తుతం మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

ఎలాంటి పర్మిషన్ లేని ఖమ్మం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లను మూసివేయాలని స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో రీజినల్ జాయింట్ డైరెక్టర్ కు ఫిర్యాదు చేసిన తెలంగాణ గిరిజన సంస్కృతి పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఏటువంటి పర్మిషన్ లేకుండా నడుపుతున్న స్కూళ్లపై చర్యలు తీసుకొని విద్యా సంస్థలను మూసివేయాలని అయన అన్నారు. ఈసందర్భంగా నల్లగొండ జిల్లా, దేవరకొండ పట్టణం,ముదిగొండ రోడ్డులోని ఓ బిల్డింగ్ లో అనుమతి లేకుండా నడుస్తున్న ఖమ్మం శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్" పై చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎంఈఓ కు పలుమార్లు చెప్పిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు స్కూల్ పై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్ అనే పాఠశాల ప్రభుత్వం నుండి ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా పూర్తిగా అక్రమంగా విద్యా కార్యకలాపాలు పాల్పడుతున్నారని పాఠశాలకు గతం నుండి ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు లేదని అయినప్పటికీ విద్యా కార్యక్రమాలు,అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్నారు. స్కూల్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల విద్యాధికారి ఎంఈఓకి పలు మార్లు సమాచారం ఇచ్చిన వారు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు నాకు సంబంధం లేదు,వాళ్లు పర్మిషన్ తీసుకోలేదు,వాళ్ల ఇష్టం వచ్చినట్టు చేసుకుంటున్నారు అనే భాష మాట్లాడడం ఎంతవరకు సమన్వయమని ఆయన అన్నారు. పాఠశాలకు 100 మీటర్ల పరిధిలో లిక్కర్ బార్, ఫంక్షన్ హాల్ వంటి విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధమైన సంస్థలు ఉన్నాయి ఉన్నతాధికారులు ఖమ్మం శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్" పై పూర్తిస్థాయి విచారణ జరిపి, అనుమతి లేకుండా నడుపుతున్న స్కూల్ పై చర్యలు తీసుకొని ఇకపై అక్రమంగా నడపకుండా కఠిన చర్యలు తీసుకొని పాఠశాల యాజమాన్యంపై పీ ఈ ఓ ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకొని మండల విద్యాధికారి ఎంఈఓ నిర్లక్ష్యం,అలసత్వం పై శాఖాపరమైన విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలి. అధికారితో పాటు ఇతర అధికారులు కూడా ఉన్నారా అనే కోణంలో కనిపిస్తుంది దీనిపై విజిలెన్స్ అధికారులు పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి .



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఐక్యతను పణంగా పెట్టే భద్రత అవసరమా?

## సంపాదకీయం...

1873 నాటి బెంగాల్ ఈస్టర్న్ ఫ్రాంటియర్ రెగ్యులేషన్ రూపంలో బ్రిటీష్ కాలం నాటి ఇన్నర్ లైన్ పర్మిట్ (ఐఎల్‌పి) వ్యవస్థ ఇప్పటికీ భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మిజోరంలాంటి కొన్ని రాష్ట్రాల్లో కొనసాగుతూనే ఉంది. స్థానికేతరులు సాంస్కృతికంగా, భౌగోళికంగా సున్నితమైన ఈ ప్రాంతాల్లో తిరగడాన్ని క్రమబద్ధీకరించడానికి రూపొందించిన ఐఎల్‌పి ఆధునిక ఫెడరల్ ప్రజాస్వామ్యంలోనూ కొనసాగుతుండడంపై చర్చలు రేకెత్తిస్తున్నాయి. నాగాలాండ్‌లో సవరించిన ఐఎల్‌టి నిబంధనలు, అలాగే అరుణాచల్ ప్రదేశ్‌లో కఠినంగా అమలు చేయడం లాంటి తాజా పరిణామాలు భారత రాజ్యాంగం కింద గ్యారంటీ ఇచ్చిన స్వేచ్ఛగా తిరగడం అనే మౌలిక హక్కును చట్టవ్యతిరేకంగా నిరోధిస్తోందా? అనే ఆందోళనలను తీవ్రతరం చేసింది. ఈ వ్యాసం ఐఎల్‌పి సమర్థనీయతను మౌలిక హక్కులపై దాని పరిణామాలు స్థానికేతరులు ఎదుర్కొనే వేధింపులు అన్నిటికీ మించి ఎలాంటి చర్యలు లేకుండా సరిహద్దు రాష్ట్రాలను పరిరక్షించగలమా అనే విస్తృత సమస్యను పరిశీలించనున్నది.తేయాకు, చమురు, కలప వంటి వనరులు పుష్కలంగా ఉన్న గిరిజన ప్రాంతాలకు ఇతరుల రాకను పరిమితం చేయడం ద్వారా తమ వాణిజ్య ప్రయోజనాలను పరిరక్షించుకోవడం కోసం బ్రిటిష్ వాళ్లు ఈ ఐఎల్‌పి విధానాన్ని ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యానంతరం అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్‌లలో స్థానిక తెగల సాంస్కృతిక ఉనికి, భౌగోళిక సమతుల్యతను పరిరక్షించడం కోసం ఈ వ్యవస్థను అలాగే ఉంచారు.

తాజాగా 2019లో మణిపూర్ కూడా ఈ జాబితాలోకి చేరింది. ఈ రాష్ట్రాల వెలుపలి భారతీయ పరిమిత కాలం అంటే పర్యాటకులుగా



1530 రోజుల పాటు ఈ రాష్ట్రాల్లో ప్రవేశించడానికి అనుమతి తప్పనిసరి. విదేశీయులకైతే ప్రొటెక్టెడ్ ఏరియా పర్మిట్ (పిఎపి) అవసరం. ఇది పొందడం చాలా కష్టం. పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, మయన్మార్ (%ద్ఝఅస్త్రశ్రీఖఎవంష్ట్ర, వీఝఅమ్ఝతీ%) ల నుంచి ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలకు తనిఖీలు లేని వలసలను నిరోధించడం కారణంగా గిరిజన తెగల ప్రత్యేక సాంస్కృతిక వారసత్వం పరిరక్షించడానికి, భౌగోళిక మార్పులను నిరోధించడానికి ఈ ఐఎల్‌పి అవసరమని సమర్థించుకోవచ్చు. ఉదాహరణకు దేశీయ పర్యాటకులకు రూ. 200 ఫీజు, దిమాపూర్‌లో కఠినంగా అమలు చేయడం వంటి నాగాలాండ్‌లో ఇటీవల చేసిన మార్పులు బంగ్లాదేశ్‌లో రాజకీయ అశాంతి తర్వాత చట్టవ్యతిరేక వలసల పట్ల ఆందోళనలను ప్రతిబింబిస్తుంది. అలాగే అరుణాచల్ ప్రదేశ్‌లో సరియైన పత్రాలు లేని వలసదారులను గుర్తించడానికి జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేయడం లాంటి తీవ్రమైన అణచివేతలు భద్రత, భౌగోళిక సుస్థిరత పట్ల రాష్ట్రాల దృష్టిని నొక్కి చెబుతున్నాయి. స్వేచ్ఛగా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లడానికి, దేశంలో ఎక్కడైనా స్థిరపడడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(డి), (ఇ) గ్యారంటీ ఇస్తోంది. అయితే గిరిజన తెగలు లేదా ప్రజాప్రయోజనాల పరిరక్షణ కోసం ఆర్టికల్ 19(5) కింద కొన్ని పరిమితులు విధించవచ్చు. కానీ అసమాన నిబంధనావళిని రూపొందించడం ద్వారా ఐఎల్‌పి ఈ హక్కులను ఉల్లంఘిస్తోందని విమర్శకులు వాదిస్తారు. ఎందుకంటే ఐఎల్‌పి రాష్ట్రాలలోని నివసించేవారు దేశంలో ఎక్కడికైనా స్వేచ్ఛగా ప్రయాణించవచ్చు.కాని మిగతా రాష్ట్రాల వారు ఈ ప్రాంతాల్లో ప్రవేశించడానికి బ్యూరోక్రాటిక్ అడ్డంకులు, ఫీజులు లాంటి వాటిని ఎదుర్కోవలసి ఉంటుంది.సమాఖ్య దేశంలో అందరికీ సమాన హక్కులు ఉండాలనే నిబంధన విషయంలో ఈ అసమానత ప్రశ్నలను లేవనెత్తుతోంది. సరిహద్దు ప్రాంతాల ప్రత్యేకమైన సామాజిక సాంస్కృతిక జీవనం, భౌగోళిక సున్నితత్వం దృష్ట్యా స్థానిక తెగల ప్రయోజనాల పరిరక్షణకు ఐఎల్‌పి లాంటి పరిమితులు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే రాజ్యాంగ అధికరణలు 14(సమానత్వం), 15 (వివక్ష రహితం), 21 (జీవించే, స్వేచ్ఛ హక్కు) లాంటి వాటికి ఐఎల్‌పి అడ్డుగా ఉందనే విమర్శలు ఉన్నాయి. ఉదాహరణకు స్థానికేతరులు అనుమతులు పొందడం, గుర్తింపు పత్రాలు సమర్పించడం, కొన్ని సందర్భాల్లో స్థానిక స్పాన్సర్ షిఫ్ పొందడం లాంటి ఆంక్షలు తమను వేరుగా చూస్తున్నారనే భావనను సృష్టించడమే కాకుండా జాతీయ సమగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. రక్షణ కోసం ఉద్దేశించిన ఐఎల్‌పి వ్యవస్థ స్థానికేతరులు వేధింపులకు తరచూ దారితీస్తోంది. %ఖతీబఖ్ఎష్ట్రశ్రీఅశ్రీజూ. ఎశీఎ, అశ్రీజూ.ఖ్రస్త్రశ్రీఖఅ౧.స్త్రశీజ.ఐఅ% లాంటి ఆన్‌లైన్ పోర్టల్స్ ద్వారా స్ట్రీమ్‌లైన్ చేసినప్పటికీ దరఖాస్తు ప్రక్రియ చాలా మందికి ఇప్పటికీ ఇబ్బందికరంగానే ఉంది. దరఖాస్తు దారులు ఆధార్, పాన్, లేదా ఓటర్ గుర్తింపు కార్డు లాంటి గుర్తింపు పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, కొన్ని సందర్భాల్లో వసతికి సంబంధించిన ధ్రువీకరణ లేదా స్థానిక రెఫరెన్స్ వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో ఒక ఇఐఎల్‌పికి వంద రూపాయలు ఖర్చు అవుతుంది. అదే తక్షణ ఇఐఎల్‌పికి రూ. 400 ఖర్చు అవుతుంది. ఇవి ఆర్థికంగా భారం కూడా. నాగాలాండ్ స్థానిక పర్యాటకుల కోసం రూ. 200, ఇతర కేటగిరిల వారికి ఎక్కువ ఫీజులతో ఫీజుల వ్యవస్థను సవరించింది. ఇది సందర్శకులకు మరింత భారంగా తయారైంది. ఇక అంతర్రాష్ట్ర సరిహద్దుల వెంబడి చెక్ గేట్ల వద్ద తనిఖీల అమలు గందరగోళంగా,భయపెట్టే విధంగా ఉంటున్నాయి. ఆలస్యాలు, ఏకపక్ష తిరస్కరణలు, అదనపు డాక్యుమెంట్లు కోసం డిమాండ్లు లాంటివి ఉంటున్నాయని పర్యాటకులు అంటున్నారు. నాగాలాండ్‌లో వాణిజ్య ప్రాధాన్యత దృష్ట్యా దిమాపూర్ చారిత్రకంగా మినహాయించినప్పటికీ తాజాగా దిమాపూర్, చుమౌకేడిమా, న్యూలాండ్‌లను ఐఎల్‌పి పరిధిలోకి చేర్చడంతో మరింత కఠినమైన తనిఖీలకు దారి తీస్తోంది. దీంతో దిమాపూర్‌ను ట్రాన్సిస్ట్ హబ్‌గా ఉపయోగించుకునే అంతర్రాష్ట్ర పర్యాటకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిబంధనలను ఉల్లంఘించిన వారు జరిమానాలు లేదా వెనక్కి తిప్పి పంపించడం లాంటి శిక్షలు ఎదుర్కోవలసి వస్తోంది. దీంతో నిబంధనలు గురించి తెలియని పర్యాటకులలో ఆందోళన పెరిగిపోతోంది. ఈ వేధింపులు దీనికే పరిమితం కాలేదు.

## అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

### నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు

### గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

### ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి

### అధికార వర్గాల సమాచారం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

:దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 అధికారులు పేర్కొన్నారు.

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

### ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం

### కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు

### ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి

**ములుగు, అక్షిత ప్రతినిధి :**

గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

### గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని

### అడ్డుకోవడం దుర్మార్గం

### అలాంటి వారిపై కఠిన

### చర్యలు తప్పవు: శ్రీధర్ బాబు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండిపడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బిఆర్ఎస్ ఉందన్నారు.2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది. నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటు-కు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో లీగల్ ఎయిడ్ క్లినిక్

### - ఏర్పాటు చేసిన లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్షిత బ్యూరో**



జిల్లాలోని వలిగొండ మండలం, టేకులసోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ కేంద్రం నందు (ఎల్ ఎస్ యు ఎం) లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. కేంద్రంలో వారి అడ్మిషన్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ లు పరిశీలించారు. అక్కడ ఉండే మానసిక వికలాంగులకి కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, మౌలిక సదుపాయాల పై ఇంఛార్జి తో చర్చించి, బోజన నాణ్యత ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఇంఛార్జి లు గోపతి మీనాక్షి, కనుమతరెడ్డి జ్యోతి ఉన్నారు.

## ఆర్థిక సాయం

రామన్నపేట అక్షిత ప్రతినిధి

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన పద్మశాలి కుటుంబానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు కొంగరి సుధాకర్ చిన్న కొడుకు కొంగరి యోగేష్ అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు ఇడెం రాధ శ్రీనివాస్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల ఖర్చులకోసం సంస్థ అధ్యక్షులు ఇడెం రాధ శ్రీనివాస్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గంజి శ్రీను , పున్న వెంకటేశం , కొంగరి జానయ్య , గంజి నర్సింహ్మ , రావీటి సతీష్ , వనం సత్తయ్య పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



## ప్రాక్టీస్ సెషన్‌లో స్టేడియం పైకప్పునే బద్దలు కొట్టేశాడు

**అక్షిత ప్రతినిధి :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025)లో సూపర్ ఫ్లాప్ అయిన తర్వాత, భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఇప్పుడు ఫామ్‌లోకి తిరిగి వస్తున్నట్లు కనిపిస్తోంది. జూన్ 20న ప్రారంభమయ్యే టెస్ట్ సిరీస్‌కు ముందు భారత సీనియర్ జట్టు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తోంది. ఈ సమయంలో, పంత్ సిక్స్ కొట్టడంతో స్టేడియం పైకప్పు దెబ్బతింది. ఈఎస్పీఎన్ క్రిక్ ఇన్ఫో ఖాతా నుండి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో, వాషింగ్టన్ సుందర్ బంతిని నెట్స్‌లో రిషబ్ పంత్ భారీ షాట్ ఆడగా.. అది కాస్తా స్టేడియం పైకప్పును తాకింది. దాంతో స్టేడియం పైకప్పు విరిగిపోయినట్లు చూడవచ్చు.

ఐపీఎల్ 2025లో లక్నో సూపర్‌జెయింట్స్ రికార్డు స్థాయిలో రూ. 27 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత, పంత్ సీజన్ అంతా ఫామ్‌లో లేడు, చివరికి ఎటువంటి ప్రాముఖ్యత లేని మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. అతని జట్టు ఆ మ్యాచ్‌లో కూడా ఓడిపోయింది. అయినప్పటికీ, %దీజజ×% అతనికి భారత టెస్ట్ జట్టు వైస్ కెప్టెన్‌గా పదోన్నతి కల్పించింది. భారత క్రికెట్ జట్టు ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో ఒక వీడియో పోస్ట్ చేయబడింది. దీనిలో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజాతో సహా చాలా మంది ఆటగాళ్ళు యాక్షన్‌లో కనిపిస్తున్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సహా కోచింగ్ సిబ్బంది కూడా ఆటగాళ్లతో మాట్లాడుతూ నెట్స్‌లో చెమటలు పడుతూ వారికి మార్గనిర్దేశం చేస్తున్నారు. గిల్, పంత్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయగా, సిరాజ్ మరియు బుమ్రా బౌలింగ్ చేస్తున్నారు. ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ నాయకత్వంలో జట్టు ఫీల్డింగ్ కూడా ప్రాక్టీస్ చేసింది. ఒక వీడియో ప్రకారం, ఈ ప్రాక్టీస్ సెషన్‌లో ప్రధాన భాగం బుమ్రా మరియు కెప్టెన్ గిల్ మధ్య జరిగిన ముఖాముఖి పోరాటం. గిల్ బుమ్రా బంతులను వదిలేయడం లేదా ఇబ్బంది పడటం కనిపించింది.

# ఓపెనింగ్ కోసం రేసులో ముగ్గురు ప్లేయర్లు!





**అక్షిత ప్రతినిధి :**

భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20న ఆరంభం కానుంది. ఆగస్టు 4 వరకు కొనసాగుతుంది. ఈ పర్యటన కోసం భారత జట్టు ఇంగ్లాండ్‌కు చేరుకుంది. గతంలో, ఇండియా ఎ జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, టీమ్ ఇండియా కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ బ్యాట్ బలహీనంగా ఉన్నట్లు కనిపించింది. కాబట్టి, ఇప్పుడు కెఎల్ రాహుల్ స్థానం కూడా ప్రమాదంలో ఉందని చెప్పడం తప్పు కాదు. గత మ్యాచ్‌లో అభిమన్యు బ్యాట్ నిశ్శబ్దంగా ఉంది, కానీ రెండవ మ్యాచ్‌లో, జట్టు కెప్టెన్ అర్ధ సెంచరీ చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అభిమన్యు ఈశ్వరన్‌ను ఇండియా ఎ జట్టు కెప్టెన్‌గా నియమించారు. రెండవ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో, అభిమన్యు 13 బంతుల్లో 11 పరుగులకే ఔటయ్యాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, కెప్టెన్ బ్యాట్ నుండి పరుగులు వచ్చాయి. రెండో ఇన్నింగ్స్‌లో అభిమన్యు ఈశ్వరన్ 92 బంతుల్లో 80 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు బలమైన స్థితిలో ఉంది. అతను కొన్ని పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ అతని అద్భుతమైన ప్రదర్శన టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో పెద్ద తేడాను కలిగిస్తుంది.నంబర్ వన్ స్థానంలో బ్యాటింగ్ చేసిన అభిమన్యు, కెఎల్ రాహుల్‌తో కలిసి రెండో వికెట్‌కు 88 పరుగులు జోడించాడు. అభిమన్యుకు గతంలో భారత టెస్ట్ జట్టులో అవకాశం లభించింది. కానీ అతనికి చివరి 11 మందిలో అవకాశం రాలేదు. అయితే, రోహిత్ రిటైర్మెంట్ తర్వాత, ఈసారి అభిమన్యు టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. అభిమన్యు 102 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 7750 పరుగులు చేశాడు. ఈ కాలంలో, అతను 27 సెంచరీలు సాధించగా, 30 హాఫ్ సెంచరీలు కూడా అతని బ్యాట్ నుండి వచ్చాయి. భారత ఎ జట్టు ప్రాక్టీస్ మ్యాచ్‌లో కరుణ్ నాయర్ అద్భుతంగా రాణించాడు. డబుల్ సెంచరీ సాధించాడు. అంతకుముందు, కరుణ్ ఐపిఎల్, దేశీయ క్రికెట్‌లో కూడా చారిత్రాత్మక పని చేశాడు. కాబట్టి, కరుణ్ నాయర్ ఓపెనర్‌గా ఎంపిక కావచ్చు. మరోవైపు, కెఎల్ రాహుల్ కూడా సెంచరీ చేసి రోజును కాపాడుకున్నాడు. కాబట్టి ఇప్పుడు ఈశ్వరన్‌కు అవకాశం లభిస్తుందో లేదో చూడాలి. యశస్వి జైస్వాల్ ఓపెనర్ గా బరిలోకి దిగనున్నాడు. అయితే మరో ఓపెనింగ్ స్లాట్ కోసం ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొని ఉంది. రేసులో కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్ లు ఉన్నారు.

టీమిండియా : శుబ్‌మాన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్/వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), అభిమన్యు ఈశ్వరన్, మహ్మద్ జయస్వర్, మహ్మద్ జయస్వర్, బి.ఎస్. ప్రసిద్ కృష్ణ, కరుణ్ నాయర్, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.



# ఈక్విటీ ఫండ్లకు తగ్గుతున్న గిరాకీ

## గత నెల 13 నెలల కనిష్ఠానికి పెట్టుబడుల రాక మే నెలలో రూ.19 వేల కోట్లకు పరిమితం

**న్యూఢిల్లీ/ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశీయ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల (ఎంఎఫ్)కు గిరాకీ తగ్గిపోయింది. గత నెలలో వచ్చిన పెట్టుబడులు 13 నెలల కనిష్ఠానికి దిగజారాయి. మే నెలలో రూ.19,013 కోట్లకు పరిమితమయ్యాయి. 2024 ఏప్రిల్ తర్వాత ఈ స్థాయిలోనే ఉండటం ఇదే తొలిసారి. నాడు రూ.18,917 కోట్లు వచ్చాయి. కాగా, ఈసారి లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్ ఫండ్స్ అన్నింటిలోకి ఇన్వెస్ట్‌మెంట్లు పడిపోవడం గమనార్హం. మదుపరులు లాభాల స్వీకరణకు దిగడమే కారణమని మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. అలాగే సూచీలు కన్సాలిడేషన్ దశలోకి వెళ్తుండటం కారణమేనంటున్నారు.

### వరుసగా ఐదో నెల

ఈక్విటీ ఫండ్స్‌లోకి పెట్టుబడులు క్షీణించడం వరుసగా ఇది ఐదో నెల. ఇక ఈ ఏడాది ఏప్రిల్‌తో పోల్చితే మే నెలలో దాదాపు 22 శాతం పతనం కనిపిస్తున్నట్టు మంగళవారం భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ (యాంఫీ) తెలిపింది. ఈక్విటీ ఎంఎఫ్‌ల్లోకి నెలవారీగా ఎంతోకొంత పెట్టుబడులు రావడం మాత్రం ఇది (మే) 51వ నెల.

### సిప్‌లకు ఆదరణ

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌కు ఇన్వెస్టర్లలో ఆదరణ బాగానే కనిపిస్తున్నది. మే నెల లో రూ.26,688 కోట్లు వచ్చాయి. ఏప్రిల్‌లో రూ.26,632 కోట్లుగా నమోదయ్యాయి.

### సెన్సెక్స్ లాభాలకు బ్రేక్

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం మిశ్రమంగా ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ నష్టపోగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ స్వల్పంగా లాభపడింది. సెన్సెక్స్ 53.49 పాయింట్లు పడిపోయి 82,391.72 వద్ద ముగిసింది. అయితే 1.05 పాయింట్లు పెరిగి 25,104.25 వద్ద నిఫ్టీ నిలిచింది. నిజానికి అంతకుముందు 4 రోజులపాటు రెండు సూచీలు లాభాల్లోనే స్థిరపడ్డ విషయం తెలిసిందే. దీంతో వరుస లాభాలకు బ్రేక్ పడినైట్టెంది. కాగా, ఐటీ, యుటిలిటీస్, పవర్, టెక్నాలజీ, హెల్త్‌కేర్, కమోడిటీస్ షేర్లు పెరిగాయి. రియల్టీ, టెలికం, ఆర్థిక సేవలు తదితర రంగాల షేర్లు నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 0.33 శాతం, స్మాల్‌క్యాప్ 0.04 శాతం చొప్పున పెరిగాయి. సెన్సెక్స్ షేర్లలో ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ, ఆర్ఐఎల్ షేర్లు నష్టపోయాయి.

మే నెలలో పెట్టుబడుల తీరిది..

ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌ల్లోకి అత్యధికంగా రూ.3,841 కోట్ల పెట్టుబడులు.

ఈక్విటీ ఆధారిత సేవింగ్ స్కీముల నుంచి రూ.678 కోట్ల పెట్టుబడులు ఉపసంహరణ.

వాల్యూ ఫండ్స్‌ల నుంచి రూ.92 కోట్లు, డివిడెండ్ ఈల్డ్ ఫండ్స్‌ల నుంచి రూ.21 కోట్లు ఔట్.


లార్జ్‌క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ.1,250 కోట్లు వచ్చాయి. ఏప్రిల్‌లో రూ.2,671 కోట్లు పోయాయి.

మిడ్‌క్యాప్ ఫండ్స్ నుంచి రూ.2,808 కోట్లు వెనక్కి.

స్మాల్‌క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ.3,214 కోట్లు రాక.

రూ.292 కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించిన గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్).

డెట్ ఫండ్స్‌ల నుంచి రూ.15,908 కోట్లు ఔట్.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## ఈవీల ఉత్పత్తికి బ్రేక్!

### చైనా నుంచి ఆగిన రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

సెమీకండక్టర్ సంక్షోభం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న దేశీయ ఆటో పరిశ్రమను మరో ఉపద్రవం ముంచెత్తబోతున్నాదా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. తమ దేశంలో లభించే అరుదైన రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంతో ప్రపంచవ్యాప్తంగా వీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ తాజా పరిణామంతో వాహన ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపి భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈవీ విస్తరణ లక్ష్యాలను దెబ్బపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశీయ ఆటోమోటివ్ తయారీదారులు ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ వాహన ఉత్పత్తిలో నిమగ్నమైన వారు అరుదైన భూ అయస్కాంతాల కొరత కారణంగా ఈ ఏడాది జూలై నాటికి తమ ఈవీ వాహనాల ఉత్పత్తిని నిలిపివేయక తప్పదని పరిశ్రమ వర్గాలు సూచించాయి.

ఏమిటీ అరుదైన భూ అయస్కాంతం?

అధునాతన వాహనాలు ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ వాహనాలు, హైబ్రిడ్‌లకు అరుదైన భూ అయస్కాంతాలు అత్యంత అవసరం. ఎలక్ట్రిక్ మోటర్లు, బ్రేకింగ్ సిస్టమ్, పవర్ స్టీరింగ్, సమర్థవంతంగా పనిచేయడం కోసం బలమైన ఆయస్కాంత శక్తిపై ఆధారపడే ఇతర సిస్టమ్‌లకు ఈ భూ ఆయస్కాంతం తప్పనిసరి. ప్రస్తుతం ప్రపంచ దేశాలకు 90 శాతానికి పైగా చైనా నుంచే ఇవి సరఫరా అవుతున్నాయి. కొన్ని అరుదైన మిశ్రమ లోహాలు, శాశ్వత ఆయస్కాంతాల ఎగుమతిపై ఈ ఏడాది ఏప్రిల్‌లో చైనా కఠిన నిబంధనలు విధించింది. జాతీయ భద్రతా ఆందోళనల కారణంగా ఈ చర్యలు తీసుకున్నప్పటికీ, అమెరికా విధించిన ప్రతీకార సుంకాలకు ప్రతిస్పందనగా ఈ చర్య తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.

# 68.7లక్షల మొక్కలు నాటే లక్ష్యం

## అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వనమహోత్సవం కింద ఈ సంవత్సరం నల్గొండ జిల్లాలో 68 లక్షల 70 వేల 800 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు. ఇందుకుగాను ఆయా శాఖలు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. వనమహోత్సవం కింద ఈ సంవత్సరం జిల్లాలో నాటే మొక్కల ఏర్పాట్లపై బుధవారం అయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో నాటనున్న 68 లక్షల 70 వేల 800 మొక్కలలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా 39 లక్షల 51,700 లు, వ్యవసాయ శాఖ ద్వారా 7 లక్షల 66 వేలు, ఉద్యాన శాఖ ద్వారా 6 లక్షల 38,000 , మున్సిపాలిటీల ద్వారా 8 లక్షల 20 వేల మొక్కలు నాటేందుకు లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆయన తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం సందర్భంగా జిల్లా అధికారులు వారి లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ వనమహోత్సవం కింద ఆయా శాఖలు వారికి నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించడమే కాకుండా, జియో ట్యాగింగ్ చేయాలని, నర్సరీలను మ్యాచింగ్, బ్యాచింగ్ చేయాలని ,అంతేకాక ప్రముఖులు మొక్కలు నాటేందుకు ఒక విఐపి స్థలాన్ని గుర్తించాలని చెప్పారు. మొక్కలు నాటే విషయంలో సాంకేతిక సలహాలు, సూచనలను అటవీ శాఖ ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం వనమహోత్సవం కింద "ప్రతి ఒక్కరూ వారి అమ్మ పేరుపై ఒక మొక్క నాటుదాం" అనే అంశాన్ని తీసుకోవడం జరుగుతుందని, పాఠశాల విద్యార్థులపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి వారి ద్వారా మొక్కలు నాటించడం జరుగుతుందని, అందువల్ల జిల్లా విద్యాశాఖ ప్రతి పాఠశాలలో మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖలు వారు నాటిన మొక్కలకు సంబంధించి తప్పని సరిగా డాక్యుమెంటేషన్ ను తయారు చేయాలని ,జల సంరక్షణ అభియాన్ కింద వివిధ రకాల పనులు చేపట్టడం జరిగిందని ,ఆ పనులు చేసిన చోట మొక్కలు నాటేందుకు అవకాశం ఉన్నందున ఆ స్థలాల్లో మొక్కలు నాటాలని, అన్ని మొక్కలతో పాటు, ఇంటి పెరట్లో నాటే మొక్కలు, ఈత మొక్కలు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. డిఆర్ డిఓ శేఖర్ రెడ్డి ,జడ్పీ ఇన్చార్జి సీఈఓ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి శ్రవణ్, ఎక్సైజ్ అధికారి సంతోష్ , డీఈవో బిక్షపతి మాట్లాడారు.

## ఆటపాటలతో కూడిన విద్యతో చిన్నారుల్లో శారీరక, మానసిక అభివృద్ధి



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య అందించడంతో చిన్నారుల్లో శారీరక అభివృద్ధితో పాటు మానసికఅభివృద్ధిపెరుగుతుందని డిడబ్ల్యూఓ కె నర్సింహా రావు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలోఅమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక పాఠశాలకు ముందు పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించాలన్నారు. కేంద్రాల్లో విద్యార్థులకు యూనిఫామ్స్, ఫ్రీస్కూల్ బుక్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ముందుగా విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ సుబ్బలక్ష్మి, సూపర్వైజర్ వీరమ్మ, ఏఎన్ఎమ్ పద్మజ, అంగన్వాడీ టీచర్లు రమణ, సుజాత, సలోమి, ఆశా కార్యకర్తలు అర్చన,వెంకటమ్మ, సునీత, స్వర్ణలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్నేహం గొప్పది...



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామానికి చెందిన తాళ్ళపల్లి భుమయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య, పిల్లలు ఒంటిరి కావడంతో వారిని ఆదుకునేందుకు నిర్ణయించిన భుమయ్య చిన్ననాటి స్నేహితులు 20,000 ఆర్థికంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు నంగునూరు మండలం నర్మేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 1995-1996 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు బుధవారం రూ.20,000 సేకరించి ఆర్థిక సహాయాన్ని భుమయ్య కుటుంబానికి బుధవారం అందజేసి ఆదుకున్నారు. భవిష్యత్‌లో కూడా అండగా ఉంటామని వారు భరోసాను కల్పించడంతో బాధితుడి కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు నాగరాజు సంతోష్ మంజుల బోంగోని శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఎగ్ బిర్యానీ

### ప్రారంభించిన సిడిపిఓ చంద్రకళ

**అక్షిత న్యూస్,వేములపల్లి :**



ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలనే సంకల్పంతో ఎగ్ బిర్యానీ పంపిణీ చేయనున్నట్లు ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్ పి క్యాంపు అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అమ్మ




మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఐదుసంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారము అందించడమే కాకుండా ఆటపాటల ద్వారా విద్యను నేర్పిస్తారనితమ పిల్లలని అంగన్వాడి కేంద్రంలో జాయిన్ చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ పంపిణీని ప్రారంభించి పిల్లలకు,తల్లులకు ఎగ్ బిర్యానీ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వై జర్ పరిమి రజిని , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, గారు, గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రేగటి రవీందర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్, నార్లకంటి సుధాకర్ ,హెల్త్ సూపర్వైజర్ శాంతా, అంగన్వాడీ టీచర్లు శోభారాణి ,రోజా ,జయమ్మ, శశికళ ,రజిత ,నిర్మల ,ఆశ వర్కర్ కౌసల్య ,తోపాటు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీ

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు



**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**



రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం తీసుకెళ్లటంతో ఈ మేరకు ఆయన ఉత్తర్వులు ఇచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలకు జిల్లా శాఖ తరుపున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ నారాయణరెడ్డి,డిఈఓ సుశీందర్ రావులకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణలు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆదేశాలు జిల్లాలోని అన్ని పాఠశాలలకు వర్తించేలా చూడాలని వారు కోరారు.

## బోరంపేటలో ఘనంగా అమ్మ మాట అంగన్వాడి బాట..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది బౌరంపేట్ లో బాచుపల్లి సెక్టార్ బౌరంపేట్. ఒకటవ..అంగన్వాడి సెంటర్లో ఘనంగా అమ్మ మాట అంగన్వాడీ బాట కేంద్రంలో కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బౌరంపేట గ్రామంలో అంగన్వాడి పిల్లలతో ర్యాలీ గా బయలుదేరి అనంతరం సెంటర్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిల్లలకు ఎగ్ బిర్యానీ తో భోజనం వడ్డించారు అంగన్వాడి టీచర్ సరిత మాట్లాడుతూ. అంగనవాడి సెంటర్లో చిన్నారులను చేర్పించాలని అంగన్వాడి కేంద్రాల్లో ప్రైవేటుకు దీటుగా.అంగన్వాడి సెంటర్లో టీచర్ పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అభ్యాసించడం ద్వారా పిల్లలు మానసిక ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుందిన్నారు అంతే కాకుండా కేంద్రాలనే ప్రతిరోజు ఉదయం ఉడికించిన గుడ్డు మధ్యాహ్నం ఆకుకూరతో లేదా కూరగాయలతో కూడిన పప్పు వండి భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు దీంతో పిల్లలు ఆరోగ్య పోషణ స్థితి ఎంతో మెరుగుపడుతుందన్నారు అంగన్వాడి కేంద్రంలో పిల్లలు అలన పాలన అమ్మను మరిపించేలా అంగన్వాడి టీచర్ హెల్పర్ చూసుకుంటున్నన్నారు.. ఈ కార్యక్రమంలో. అంగన్వాడి టీచర్ కే సరిత ఏ ఎం ఎన్. మంజుల హొమియోపతి డాక్టర్ ఆశ వర్కర్లు సంతోషమ్మ ఆయలు గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వాలి

### సబ్ కలెక్టర్ అమిత్ ను కోరిన బిసి కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్

**మిర్యాలగూడ, జూన్ 12 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ జర్నలిస్టులకు సత్వరంగా ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి పట్టాలివ్వాలని కోరుతూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ను తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ కోరారు. బుధవారం మిర్యాలగూడ వచ్చిన ఆయనను జర్నలిస్టులు స్థానిక ఎన్ఎస్పి అతిథి గృహంలో కలసి ఘనంగా సన్మానించారు. ఇళ్ల స్థలాల పట్టాల గురించి విలేఖరులను ప్రశ్నించగా పట్టాలిచ్చే ప్రక్రియపై రెవిన్యూ శాఖ అధికారులు ఇంకా కసరత్తులు చేస్తున్నారని ఇంకా కొలిక్కి రాలేదని వివరించారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు ఫోన్ చేసి సత్వరం పట్టాల పంపిణీ చేపట్టాలని కోరారు. అదేవిధంగా తన లేఖను సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు ఆయన పిఎ జర్నలిస్టులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, ఎండి.అస్లామ్, జి.వెంకన్న, గుండా మహేష్, నాగేందర్, ఎలుగుబల్లి వెంకట్, నాగరాజు, వేణురెడ్డిలున్నారు.

## భూ భారతితో సమస్యలు పరిష్కారం

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**అక్షిత న్యూస్, వేములపల్లి :**



భూ భారతి చట్టంతో భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములపల్లి మండలంలోని మొల్కపట్నం గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొల్కపట్నం గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో రైతుల నుంచి 61 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సు ద్వారా 493 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. రెవిన్యూ సదస్సులలో రైతులు తమ భూములకి సంబందించి అన్ని పత్రాలను జత చేసి భూ సమస్యలను ధరఖాస్తు రూపంలో సమర్పించాలని తదుపరి అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి సమస్యను పరిష్కరించటం జరుగుతుందని అయన తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్ లలో అప్లోడ్ చేశామని పేర్కొన్నారు.20 వరకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి 13 బి జారీ చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 లోపు పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి తహసిల్దార్ హేమలత, డిప్యూటీ తహసిల్దార్ కోటేశ్వరి, ఆర్ ఐ లు మహేందర్ రెడ్డి, స్పందన రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సరిత, కంప్యూటర్ ఆపరేటర్లు హర్ష, గణేష్ పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది బాచుపల్లి సెక్టర్ శంబిపూర్ అంగన్వాడి సెంటర్లో ఘనంగా అమ్మ మాట అంగన్వాడి బాట సూపర్వైజర్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం. అంగన్వాడి టీచర్ స్రవంతి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో పిల్లలను చేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో. అంగన్వాడి టీచర్ స్రవంతి పద్మ ఆయా మంజుల ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు గ్రామస్తులు పిల్లల తల్లులు గర్భిణీ స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

# సినిమా
CINEMA




## సినీ ఇండస్ట్రీలో 40 ఏండ్లు పూర్తిచేసుకున్న శివరాజ్ కుమార్.. మెగాస్టార్ చిరంజీవి స్పెషల్ విషెస్

దిగ్గజ నటుడు, కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 40 ఏండ్లు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనకు కన్నడ సినీ ప్రముఖులతో ఇతర భాష నటులు కూడా శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు. తాజాగా అగ్ర కథానాయకుడు చిరంజీవి కూడా శివరాజ్‌కుమార్‌కి ప్రత్యేక విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఒక వీడియోను విడుదల చేశాడు. శివరాజ్ కుమార్ తండ్రి నటుడు రాజ్ కుమార్‌తో నాకు ప్రత్యేకమైన అనుభందం ఉంది. ఆయన నాకు తండ్రిలాంటివారు. అతను కేవలం ఒక సూపర్ స్టార్ కంటే కూడా ఒక డెమి గాడ్. అతడితో ఉన్న రిలేషన్ వలన వారి ఫ్యామిలీ నాకు కూడా కుటుంబంలాగా మారిపోయింది. అతడి కొడుకులు శివరాజ్ కుమార్, అప్పు(పూనీత్ రాజ్ కుమార్), రాఘవేంద్ర నా ఫ్యామిలీగా మారారు. అయితే రాజ్‌కుమార్ వారసుడిగా ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే సూపర్‌స్టార్‌గా ఎదిగాడు శివరాజ్ కుమార్. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అద్భుతమైన విజయాన్ని సాధించారు. నా కళ్ళ ముందే సూపర్‌స్టార్‌గా ఎలా ఎదిగాడో చూడటం నా హృదయాన్ని ఆనందంతో, గర్వంతో నింపుతుంది. ఆయన సినిమాల్లోకి వచ్చి అప్పుడే 40 పూర్తి చేసుకున్నారంటే నమ్మబుద్ధి కావట్లేదు. ఇది ఎంతో ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ మైలు రాయిని చేరుకున్నందుకు నిన్ను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. నువ్వు ఇలాంటి మరిన్ని విజయాలను సాధిం చాలని.. అభిమానులతో పాటు యువతకి మీ సినిమాలు స్ఫూర్తిగా నిలవాలని చిరంజీవి చెప్పుకోచ్చాడు.



## నాన్నకు పుట్టినరోజు బహుమతి

ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడైన తన తండ్రి ప్రకాశ్ పదుకొనే 70వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది అగ్ర కథానాయిక దీపికా పదుకొనే. ఈ సందర్భంగా ఆయనకు ఓ అద్భుతమైన బహుమతిని అందించింది. పదుకొనే స్కూల్ ఆఫ్ బ్యాడ్మింటన్ మరో శాఖను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. దీనిని తన తండ్రికి అంకితమిస్తున్నట్లు తెలిపింది. 'బ్యాడ్మింటన్ క్రీడ మన శారీరక, మానసిక ఆరోగ్యాలను ఎంతలా మారుస్తుందో నేను ప్రత్యక్షంగా తెలుసుకున్నా.అందుకే పదుకొనే స్కూల్ ఆఫ్ బ్యాడ్మింటన్‌ను ప్రారంభించాం. ఈ సంస్థ ద్వారా క్రమశిక్షణతో కూడిన బ్యాడ్మింటన్ క్రీడలో శిక్షణనిస్తున్నాం. ఈ వయసులో కూడా నాన్న బ్యాడ్మింటన్‌ను ప్రాణంగా ప్రేమిస్తారు. అదే ఆయనకు ప్రపంచం. బ్యాడ్మింటన్ ఫర్ ఆల్ అనే లక్ష్యంతో నాన్నకు కానుకగా ఈ బ్రాంచీని ప్రారంభించడం ఆనందంగా ఉంది' అని దీపికా పదుకొనే ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొంది. ఇప్పటికేపలు నగరాల్లో పదుకొనే స్కూల్ ఆఫ్ బ్యాడ్మింటన్ బ్రాంచీలు ఉన్నాయి. దీపికా పదుకోన్ తెలుగులో ఇటీవలే అల్లు అర్జున్-అట్లీ చిత్రానికి ఓకే చెప్పింది.





## కాస్త ఓపిక పట్టాలి.. పూజాహెగ్డే

సినీరంగంలో హీరోలతో పోల్చుకుంటే నాయికల కెరీర్ స్పాన్ తక్కువగా ఉంటుంది. ఒకవేళ వరుసగా ఫ్లాపులు పలకరిస్తే సదరు కథానాయికల కెరీర్ ప్రశ్నార్థకంగా మారుతుంది. కానీ ఈ ట్రెండ్‌కు భిన్నంగా ఇండస్ట్రీలో నిలదొక్కుకుంటున్నది మంగళూరు సోయగం పూజాహెగ్డే. గత మూ డేళ్లుగా ఈ భామకు ఒక్క హిట్ కూడా దక్కలేదు. ఇటీవల వచ్చిన 'రెట్రో' సైతం డిజాస్టర్‌గా నిలిచింది.వరుస ఫ్లాఫ్‌లు వచ్చినా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసాన్ని కనబరుస్తున్నది పూజాహెగ్డే. కెరీర్‌లో ఇదొక బ్యాడ్‌ఫేజ్ అని, కాస్త ఓపిక పడితే అన్నీ సర్దుకుంటాయని విశ్వాసం వ్యక్తం చేస్తున్నది. అందుక్కారణం లేకపోలేదు. ప్రస్తుతం ఈ భామ చేతిలో ఉన్నవన్నీ భారీ చిత్రాలే. రజనీకాంత్ 'కూలీ'లో అతిథి పాత్రలో కనిపించనుంది.ఇక దళపతి విజయ్‌తో కలిసి నటిస్తున్న 'జన నాయగన్'పై తమిళనాట భారీ అంచనాలున్నాయి. రాజకీయ రంగప్రవేశం దృష్ట్యా విజయ్ నటిస్తున్న చివరి చిత్రమిదే కావడంతో బ్లాక్‌బస్టర్ గ్యారంటీ అంటున్నారు. దీనితో పాటు తమిళంలో పూజాహెగ్డే 'కాంచన-4'లో నాయికగా నటిస్తున్నది. ఆ ప్రాజెక్ట్‌పై అంచనాలున్నాయి. ఈ సినిమాలతో తన కెరీర్ గాడిలో పడుతుందని, ఓ ఏడాది ఓపిక పడితే చాలు ఇక విజయాలే అంటున్నది పూజాహెగ్డే.

## హారర్ థ్రిల్లర్ నిశ్శబ్ద

మనోజ్‌కుమార్, ఆశిత రెడ్డి జంటగా నటిస్తున్న హారర్ థ్రిల్లర్ 'నిశ్శబ్ద'. రమణమూర్తి తంగెళ్లపల్లి దర్శకుడు. శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మాతలు. చిత్రీకరణ పూర్తయింది. మంగళవారం టీజర్‌ను విడుదల చేశారు. కథానుగుణంగా రాత్రి వేళల్లో ఎక్కువ భాగం షూటింగ్ చేశామని, డిఫరెంట్ హారర్ థ్రిల్లర్‌గా మెప్పిస్తుందని, కథలోని మలుపులు ఉత్కంఠకు గురిచేస్తాయని దర్శకుడు తెలిపారు.తన పుట్టినరోజు సందర్భంగా టీజర్ రిలీజ్ కావడం ఆనందంగా ఉందని, విభిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందని నిర్మాత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా కథానాయికగా పరిచయమవుతున్నానని, అభినయ ప్రధానమైన పాత్రలో నటించానని ఆశిత రెడ్డి చెప్పింది. స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న చిత్రమిదని హీరో మనోజ్‌కుమార్ తెలిపారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రమణమూర్తి తంగెళ్లపల్లి.



## న్యూఏజ్ లవ్‌స్టోరీ సయారా

ఆషికి-2, మలంగ్, ఏక్ విలన్ వంటి ప్రేమకథా చిత్రాల్ని రూపొందించిన దర్శకుడు మోహిత్ సూరి తాజా చిత్రం 'సయారా'. ప్రముఖ నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిల్మ్స్ తెరకెక్కిస్తున్నది. అనీత్ పద్దా కథానాయికగా నటిస్తున్నది. ఈ సినిమా నుంచి 'బర్బాద్..' అనే ప్రేమగీతాన్ని విడుదల చేశారు. దిలిష్ స్వరకల్పన చేస్తూ సాహిత్యాన్ని అందించాడు. జుబిన్ ఆలపించారు. ఈ సినిమా గురించి దర్శకుడు మోహిత్‌సూరి మాట్లాడుతూ 'న్యూఏజ్ లవ్‌స్టోరీ ఇది. నేటి యువత మనోభావాలకు అద్దంపట్టేలా ఉంటుంది.సంగీతభరిత ప్రేమకథా చిత్రంగా మెప్పిస్తుంది. 'బర్బాద్..' పాటలో లోతైన భావాలున్నాయి. ప్రేమికుల గొప్పదనాన్ని చాటుతూ, ప్రణయబంధంలోని మాధుర్యాన్ని తెలియజేస్తుంది. ఓ హృద్యమైన ప్రేమకథగా 'సయారా' అందరిని మెప్పిస్తుంది' అన్నారు. జూలై 18న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.





# ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంపై రైరులకు అవగాహనకల్పించి, రైతుల నుంచి దరఖాస్తులు స్వికరిం చేందుకు బుధవారం మాడ్గుల పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు ను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ



భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, రైతుల భూములకు సంబంధించిన సమస్యలను తెలుసుకునేందుకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ గ్రామాలలో రెవిన్యూ సదస్సుల ను నిర్వహించడం జరుగుతుందన్నారు.రెవిన్యూ సదస్సులలో అన్ని రకాల భూ సమస్యలను నిర్దేశించబడిన దరఖాస్తులలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుంచి స్వికరించిన ప్రతి దరఖాస్తను కంప్యూటర్ లో అప్లోడ్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజలు రైతులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సురేష్ కుమార్,నాయబ్ తహశీల్దార్ కత్తుల సైదులు, ఆర్ఐ లు రేణుక, నాగయ్య, పాల్గొన్నారు.

# అభిమాన జర్నలిస్టుతో అక్షరభ్యాసం






**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :**

చదువులో తమ పిల్లలు రాణించాలనే మొక్కుబడితో సాధారణంగా ఆలయాల్లో వేద పండితుల చేతుల మీదుగా తమ పిల్లలకు తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయిస్తుండడం చూస్తుంటాం. కానీ దశబ్దాలుగా తమ కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలిచి అభిమానాన్ని చూరగొన్న ప్రజా జర్నలిస్టుతో తమ కూతురికి అక్షరాభ్యాసం చేయించి, వారి కోరికను తీర్చుకున్నారు ఆ తల్లిదండ్రులు. వివరాల్లోకి వెళ్తే...సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ కు చెందిన సోము బాల్ నర్సయ్య కుటుంబం, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీకి గత 40యేండ్లుగా వీర అభిమానులు. పదకొండేండ్ల క్రితం బాల్ నర్సయ్య మృతి చెందినప్పటికీ, అతని కుమారులు సోము యాదగిరి, సోము కుమార్ లు అదే అభిమానాన్ని కొనసాగిస్తున్నారు. నాటి నుండి నేటి వరకు ఆ కుటుంబానికి విరాహత్ అలీ చేదోడుగా నిలిచారు. అయితే తమ అభిమాన అక్షర యోధుడు విరాహత్ అలీ చేతుల మీదుగా తమ కూతురికి అక్షరభ్యాసం చేయించాలనేది వారి కోరిక. దీంతో బుధవారం నాడు ఆ కుటుంబం బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయానికి చేరుకొని విరాహత్ అలీ చేతుల మీదుగా చిన్నారి హరిచరణకు అక్షరాభ్యాసం చేయించుకొని ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, తన పట్ల యాదగిరి కుటుంబానికి ఉన్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. హరిచరణ చదువుకు భవిషత్తులో తన పూర్తి సహకారం ఉంటుందని, ఆమె సమాజంలో ఉత్తమురాలిగా ఎదగాలని ఆశీర్వదించారు.






Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



## సాయి ఠాకూర్ విజయం మిర్యాలగూడకు కీర్తి

వార్త 8లో




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

గురువారం, 12 జూన్ 2025 | పేజీలు : 8


# భూ కబ్జాలపై కొరడా

## సమస్యలకు చెక్ కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రెవెన్యూ సదస్సుల లో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, ఏపీ లింగోటం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికున్న భూ సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, ఒకవేళ ఎవరైనా రెవెన్యూ సదస్సులకు హాజరు కాలేకపోతే, ఈనెల 20 వరకు నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించవచ్చని స్పష్టం చేశారు. భూసమస్యల పరిష్కారంలో భాగంగా చట్టప్రకారం వెసులుబాటు ఉంటే రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూములను అన్యక్రాంతం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సులో భూముల కు సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, అందువల్ల వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పునరుద్ఘాటించారు. అంతకు ముందు కలెక్టర్ నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని 2 వ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన గర్భిణి స్త్రీలు,...మిగతా 2లో



## పేదల సొంతింటి కల నెరవేర్చడం నా అదృష్టం.. ఎమ్మెల్యే బాలు నాయక్

వార్త 8లో



## మాదాపూర్ డివిజన్‌లో ముందుస్తు దోమల నివారణసదస్సు.

వార్త 8లో

## యశోద హాస్పిటల్‌కు వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



వార్త 2లో

# ప్రీ స్కూల్ విద్య చిన్నారులకు ఆసరా

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో బుధవారం పండుగ వాతావరణంలో గాంధీనగర్ సెక్టార్, పాపోసుల దిబ్బ-3 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మమత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో...మిగతా 2లో





## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

వార్త 8లో

# భూ కబ్జాలపై కొరడా



కేంద్రంలో నమోదు చేయించాలని, అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు కూడా అంగన్వాడీ లో నమోదు కావాలని, దీనిద్వారా ప్రభుత్వం వారికై ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు మంచి అవకాశం అని తెలిపారు. గర్భిణీ స్త్రీలు సమయానికి పరీక్షలు చేయించుకో వడంతో పాటు, పౌష్టికాహారం తీసుకోవాలని, లేనట్లయితే జన్యు లోపంతో పిల్లలు పుట్టే అవకాశాలు ఉన్నాయని, అంతేకాక పుట్టిన తర్వాత చనిపోయేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జన్యు పరమైన లోపాలతో పిల్లలు పుట్టకుండా ఉండేందుకు మేనరికం వివాహాలు, మూఢనమ్మకాల వంటివి పాటించవద్దని కోరారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం తో పాటు, ఐరన్ ఫోలిక్



## సమస్యలకు చెక్ కలెక్టర్ ఇలా త్రిపాఠి

(మొదటి పేజీ తరువాయి)

బాలింతలు, చిన్న పిల్లలతో మాట్లాడి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యపై తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరిని తప్పనిసరిగా అంగన్వాడి మాత్రలు ఇవ్వడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెళ్లయిన మహిళలు గర్భిణీ కావాలనుకున్నప్పుడు 3 నెలల ముందు నుండే ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పోషకాహారంతో పాటు, మెను లో ఎగ్ బిర్యానీ ని చేర్చడం జరిగిందని, దీనివల్ల ఆరోగ్యం బాగా మెరుగవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్న పిల్లలతో రైమ్స్ పాడించారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, నార్కెట్పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరావు, సిడిపిఓ హరిత తదితరులు ఉన్నారు.

## యశోద హాస్పిటల్ కు వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగాం నియోజకవర్గ ఎమ్మెల్యే%ు% బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి బుధవారం ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ప్రమాదవశాత్తుగా కాలుకు గాయం కావడం వల్ల సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని, చేర్యాల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సతీమణి నీలిమ ని మరియు కుమారుడు అనురాగ్ ను కలసి పల్లా ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. యశోద హాస్పిటల్ కు బయలుదేరిన వారిలో చేర్యాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు ము స్త్యాల బాల్ నరసయ్య , ముస్త్యాల నాగేశ్వరరావు, అంకుగారి శ్రీధర్ రెడ్డి, నిమ్మ రాజీవ్ రెడ్డి, పూర్మ వెంకటరెడ్డి, బురగోని తిరుపతి, గౌడ్, తాడెం రంజిత కృష్ణమూర్తి , శివ గారి అంజయ్య , పచ్చి మడ్ల మానస గౌడ్, కౌశల్ కిషోర్, పచ్చి మడ్ల సిద్ధి రాములు గౌడ్, బుడిగే శ్రీను గౌడ్, శ్రీరామ్, మరియు మండల నాయకులు వాకులాభరణం పంతులు, కోతి దాసు, మంద యాదగిరి తదితరులు ఉన్నారు.

## తెలంగాణకు వరం కాళేశ్వరం

**నంగునూర్, అక్షిత ప్రతినిది:**

నంగునూరు మండలం కేసిఆర్ కు మద్దతు తెలిపేందుకు నంగునూరు మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బీఆర్కే భవన్ వద్దకు భారీ సంఖ్యలో పోయారు. కేసీఆర్కు మద్దతుగా జై కేసీఆర్.. జై తెలంగాణ%ొ%అని నినాదాలు చేశారు. దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి నినాదాలు చేసి రేవంత్ సర్కార్పై నిప్పులు చెరిగారు.మొత్తంగా బీఆర్కే భవన్ పరిసరాలు పోలీసులతో మోహరించడంతో.. పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నారు.మాట్లాడుతూకాళేశ్వరం నాలుగేళ్లలో పూర్తి చేసి 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో వంద కాంపోనెంట్స్ ఉన్నాయి. ఒక్క దాంట్లో చిన్న సమస్య వస్తే మొత్తం ప్రాజెక్ట్ వేస్ట్ అంటున్నారు. ఇరిగేషన్పై కేసీఆర్ కు ఉన్న అవగాహన ఏ నాయకుడికి లేదు. ప్రజల దృష్టి మరల్చడానికి సీఎం ఆడిస్తున్న డ్రామాలు ఇవి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టిని మరల్చడానికి సీఎం ప్రయత్నిస్తున్నారు మేడిగడ్డలో కాంగ్రెస్ వాళ్లే కుట్ర చేసి ఉంటారు. సీఎం రేవంత్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.మంత్రులకు శాఖలు కేటాయించడానికి కూడా ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లారు. 94వేల కోట్ల ప్రాజెక్టు లో లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుంది. ప్రతినిధులను ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవలే మాజీ మంత్రులనూ విచారించింది.

## ప్రీ స్కూల్ విద్య చిన్నారులకు ఆసరా



(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించబడే ప్రీ స్కూల్ విద్యను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను చక్కగా మామిడి తోరణాల, పువ్వులతో అలంకరించబడి, అదేవిధంగా స్కూల్ ఓపెనింగ్ కార్యక్రమాన్ని బడిగంట ద్వారా ప్రారంభించి, పిల్లలను పుష్ప గుచ్చాలు అందించి పండుగ వాతావరణంలో సంతోషంగా ఆహ్వానించారు. అదేవిధంగా బడిబాటకు సంబంధించిన స్లొగన్స్ తో అమ్మ మాట- అంగన్వాడీ బాట ర్యాలీని నిర్వహించారు.అర్హులైన లబ్ధిదారులను అంగన్వాడీ కేంద్రాలకు ఆహ్వానించారు. అనంతరం పిల్లలు, తల్లిదండ్రులు తదితరులతో సెల్ఫీ ఫోటో దిగి పిల్లలను సంతోషపరచారు. అదేవిధంగా సీడీపీఓ మమత పిల్లలకు ఎగ్ బిర్యానీ భోజనం పిల్లలకు వడ్డించారు. ఈ విధంగా అందరికీ ప్రీ స్కూల్ పిల్లల యొక్క నమోదు, పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో గాంధీనగర్ సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం మొహ్మద్,బీసీ కవిత, అంగన్వాడీ టీచర్స్ టి.అరుణ, ధనలక్ష్మి, ఉమా రాణి, నాగమణి, నిర్మల, ప్రమీల, ఆశవర్కర్ రజిత? హెల్పర్ లక్ష్మీ కాంతం, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం:

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి : ప్రజా సమస్యలను తీర్చడమే లక్ష్యంగా డివిజన్లో పర్యటిస్తున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల గచ్చిబౌలి విలేజ్ స్ట్రీట్ నెం. 2, స్ట్రీట్ నెం. 3 లో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్ మరియు స్థానిక నాయకులతో కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై పర్యటించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఆయా కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకొని, వారి విజ్ఞప్తి మేరకు కాలనీలలో స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ పరిష్కరించేలా కృషి చేస్తున్నామని అన్నారు. డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందు సింగ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, సత్తార్, అర్జున్, సత్యనారాయణ, సదానంద్, ఇబ్రహీం, ముకేష్ సింగ్, విజయ్ సింగ్, గణేష్, ప్రకాష్, చరణ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు 12 వేల రూపాయల ఆత్మీయ భరోసా తక్షణమే అందించాలి

## వ్య. కా. సం. జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**



ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ వేరకు ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12,000 ఆత్మీయ భరోసా అందించాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల మండలం తెలగ రామయ్య గూడెం గ్రామంలో జరిగిన మండల వ్యవసాయ కార్మిక సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..... ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించుకునేందుకు ఐక్య ఉద్యమాలు నిర్మించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సాధించుకునేందుకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించామని, యూపీఏ 1 ప్రభుత్వ హయాంలో కనీస ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద వ్యవసాయ కార్మికులకు జీవిత భద్రత కల్పించేందుకు సాధించుకున్న ఆ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వ ఓ పక్క కుట్ర పలుతోందని, ప్రతి బడ్జెట్లో నిధుల కోత విధిస్తూ మెల్లమెల్లగా ఉపాధి హామీ పథకాలు ఎత్తివేసేందుకు కేంద్రం చేసిన ప్రయత్నాలను అడ్డుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ సంవత్సరానికి 12 వేల రూపాయలతో పాటు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలీకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రథమ ప్రాధాన్యత పేద వ్యవసాయ కార్మికులకు ఇవ్వాలని, సంవత్సరానికి ?200 రోజుల పని కల్పించి రోజులు 700 రూపాయల వేతనం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశానికి సోమగాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా.. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సోమ గాని ప్రసాద్, యల్లావుల నరేష్, చలక మీది ప్రసాద్ పాల్గొన్నారు.

# ఊరురా అమ్మ మాట అంగన్వాడి బాట

## అవగాహన ర్యాలీలు గ్రామ సభలు




**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని మాడ్గులపల్లి మండలం ఆగమోత్కూర్ సెక్టార్ తో మాడ్గులపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో ఊరురా అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీలు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. బుధవారం మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలోని 1-2-3 అంగన్ వాడి కేంద్రాలతో పాటు ఇందు గులగ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించి అవగాహన ర్యాలీ లు తీసి గ్రామ పంచాయతీ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆగా మోత్కూర్,మాడ్గులపల్లి సెక్టార్ ల సూపర్వైజర్లు జె. నాగమణి, లక్ష్మి లు మాట్లాడుతూ 3 నుండి 5 ఏళ్ళ పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలనికోరారు. బడిబాట కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గృహసందర్శనలు చేసి పిల్లలను అంగన్వాడీ లో నమోదు చేసుకోవాలని తల్లులకు టీచర్లను కోరారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఎల్ కేజీ,యూకేజీ విద్యను ఆటపాటలతో నేర్పించమే కాకుండా పిల్లలతో పాటుగర్భిణీలకు,బాలింతలకు తల్లులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేందర్ రెడ్డి, ఎఎన్ఎం వనజాత, ఆశవర్కర్లు కోటమ్మ ,సావిత్రి అంగన్వాడి టీచర్లు -హేమలత, పద్మ, షాకిరాబాను, నాగమణి సునంద వరలక్ష్మి, అంగన్వాడీ ఆయాలు సోమమ్మ, స్వప్న లతో పాటు అంగన్వాడీ పిల్లలు ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందితో వ్యక్తి మృతి...



**నంగునూరు అక్షిత ప్రతినిధి.**

మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన ఖాతా పరమేశ్వర్ తండ్రి మల్లయ్య 26 సంవత్సరలు చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోయి తనకి ఒక చెల్లి ఉన్నది. వారి అమ్మమ్మ దగ్గర నర్మేట నందు చాలా రోజులు ఉన్నారు. ఈ మధ్యనే పుట్టిన ఊరు మైసంపల్లి లో ఉంటున్నారు.చెల్లెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు, దానితో ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగాలేక తన చెల్లి పెళ్లి మరియు తన పెళ్లి ఉన్నందున ఆర్థిక పరిస్థితి గురించి వాళ్ళ అమ్మమ్మకి, వాళ్ళ పెదనాన్నకి చెప్తూ బాధపడుతుండేవాడు. దానితో జీవితం మీద విరక్తి తో సోమవారం నాడు ఉదయము నర్మేట గ్రామంలో తన అమ్మమ్మ వాడే బీపీ గోలీలను దాదాపు 20 వరకు మింగి ఆత్మహత్యకు పాల్పడగా సిద్దిపేటకు ఆస్పత్రి నందు మరియు గాంధీ ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ ఈ బుదవారం ఉదయం 2 గంటలకు మరణించినాడని అతని పెదనాన్న ఖాతా చంద్రయ్య మైసంపల్లి గ్రామం ఫిర్యాదు మెరుపు కేసు నమోదు చేసినట్టు యం డి ఆసిఫ్ రాజగోపాల్పేట తెలిపినారు.

# దళిత ఎమ్మెల్యే పై విషం చిమ్ముతూ... దిగజారుతున్న సోషల్ మీడియా

## ఎమ్మెల్యే ను విమర్శిస్తే రాజకీయ కాల గర్భంలో కలిసిపోవడం ఖాయం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి**



ఏళ్లుగా వెనుకబడ్డ తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుస్తున్న తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ పై సోషల్ మీడియా వేదికగా కొంతమంది స్వార్థపరులు విషం చెబుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకునే ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేసిన వారు రానున్న రోజుల్లో రాజకీయ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని అన్నారు. దళిత ఎమ్మెల్యే ఆత్మాభిమానం మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం మీ దిగజారుడుతనానికి పరాకాష్ట అన్నారు. ఆకాశం పై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల ఆదరణ చూరగొంటున్న ఎమ్మెల్యే పై కొందరు కావాలని ఎడిటింగ్ వీడియో మార్కింగ్ చేసి దళిత ఎమ్మెల్యే పై కుట్ర బుద్ధితో ప్రజలలో అభాస పాలు చేయాలని వక్ర బుద్ధితో దొంగ వీడియోలు సృష్టించాలని తెలిపారు. ప్రజలు ఉన్నారనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు.

# నాడు తెలంగాణను... నేడు ఉద్యమకారులను అడ్డుకుంటున్నారు





**-ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే సహించం**

**-బిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కి తప్పదు**

**-ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య**

**-నల్ల దుస్తులతో నిరసన**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నాడు తెలంగాణ రాకుండా అడ్డుపడ్డారు.. నేడు ఉద్యమకారులను అడ్డుకుంటున్నారని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య అన్నారు. హైదరాబాద్ నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద నల్ల జండాలు నల్ల కడువాలతో వెళ్ళి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులను ఏకం చేసి అమరవీరుల స్థూపం వద్దకు ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బత్తుల సోమయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ప్రాంతానికి ఏ విధంగా అయితే అన్యాయం జరిగిందో నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉద్యమకారుల కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టంగా ఉన్న మిలియన్ మార్చ్ ను ఆదర్శంగా తీసుకుని మరో మిలియన్ మార్చ్ కు సిద్ధం అవుతామని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాడు అన్ని పార్టీలను అన్ని వర్గాలను ఏ విధంగానైతే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కలుపుకుని పోరాడామో అదే పందాలో నేడు కూడా మరో ఉద్యమానికి నాంది పలుకుతామని అన్నారు. మాతో కలిసిరావడానికి గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు అందరూ సిద్ధంగా ఉన్నారని మా మౌనాన్ని చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు. బిఆర్ఎస్ పాలనలో ఉద్యమ నేతగా ఉన్న కేసీఆర్ ను పదేళ్లపాటు సహించాం ఎలాంటి న్యాయం జరగలేదు. ఎలాగైతే ముఖ్యమంత్రి ని చేసామో అలాగే పుట్టగతులు లేకుండా చేశామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఇచ్చారనే ప్రేమతో సోనియా గాంధీపై గౌరవంతో కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చి రెండేళ్లు కావాస్తున్నా ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించేందుకు కాని వారికి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు మీనమేశాలు లెక్కిస్తున్నారు. తెలంగాణ వ్యతిరేకుల చెప్పుడు మాటలువిని ఉద్యమకారులకు అన్యాయం చేయాలని చూస్తే నష్టపోయేది కాంగ్రెస్ పార్టీయే అని సోమయ్య అన్నారు. నాడు రాష్ట్రంలో వలస వాదులపై పోరాడామని నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి ఉద్యమకారులకు అన్యాయం చేయాలని ఆ పార్టీని తప్పుదోవ పట్టిస్తున్న వలసవాదులను కనిపెట్టుకుని ఉద్యమకారులకు న్యాయం చేయాలనీ అన్నారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడానికి వెళ్తున్న ఉద్యమకారులను నేడు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులే ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని బత్తుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోనియమ్మ అంటే కాంగ్రెస్ పార్టీ అంటే తమకు గౌరవం నమ్మకం ఉందనీ అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఏదో ఒక ప్రకటన చేయాలని కోరారు. మేమేమన్నా మీ అస్తులు అడుగుతున్నామా..? మాకు న్యాయ బద్దంగా రావాల్సిన హక్కులనే కదా అడిగేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా బిడ్డల ప్రాణ త్యాగం కనిపించడంలేదా..? వారిని కోల్పోయిన తల్లిదండ్రుల అక్రందన వినిపించడంలేదా..? వారి ఉసురు తగిలిన ప్రభుత్వం ఏమైందో గుర్తు చేసుకోండి అని సోమయ్య అన్నారు. ప్రజలంతా కసితో ఉన్నారనీ. ఉద్యమకారులు ఒక్క పిలిపునిస్తే చీమల దండులా వచ్చి పాములను ఖతం పట్టిస్తారనీ అక్కడి దాకా తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ మేటు ఈదుల రమేష్ ను ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించాలి

**డిఆర్డిఓ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేసిన గట్టుసింగారం గ్రామస్తులు**




**అడ్డగూగూరు,అక్షిత ప్రతినిధి :**

అడ్డగూడూరు మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో ఐదు సంవత్సరాలు గా సీనియర్ మేటుగా పనిచేస్తున్న ఈదుల రమేష్ ను ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించాలని అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రాజిరెడ్డికి గట్టుసింగారం గ్రామ ప్రజలు ఈదుల రమేష్ ను పూర్తిస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించాలని వినతి పత్రం అందజేశారు.

## కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆరాధ్య నాయకుడు, కాంగ్రెస్ పార్టీ కుట్రలు కుతంత్రాలను చేధిస్తాం..

**మారబోయిన రవి యాదవ్..**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

– శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ నుండి బిఆర్ఎస్ సైనికులు. రవి యాదవ్ మాట్లాడుతూ కేసిఆర్ అంటే తెలంగాణ ప్రజల గుండె సప్పుడు అలాంటింది తప్పుడు ఆరోపణలు చేస్తూ వారి మనోభావాలు దెబ్బతీయడం ఇది సరైన పద్ధతి కాదు అని ప్రభుత్వానికి తమ నిరసన ద్వారా తెలుపడం జరుగుతుంది అని అన్నారు. కేసిఆర్ కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు, తెలంగాణ బాపు, కేసీఆర్ కి సంఘీభావంగా బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న మారబోయిన రవి యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం. బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు,



మహిళా నాయ కురాలులు, అభిమానులు, కార్యకర్తలు కేసీఆర్ కు సంఘీ భావం తెలిపారు. మబ్బులు విడిచిన సూర్యుడి లా కేసీఆర్ కుట్రలు కుతంత్రాలను చేధించుకుని తన మార్క్ పాలనతో తెలంగాణ రాష్ట్రంలో వెలుగులు నింపుతాడని ప్రజలు స్వచ్ఛందంగా తనకు సంఘీ భావం తెలపడం ఇందుకు నిదర్శనం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత...!

జనగామ, అక్షిత ప్రతినిధి:



జూన్ 11 వ తేదీన ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా కార్మిక సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో పోస్టర్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పిల్లల బాల్యాన్ని, హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అన్నారు. పిల్లలు ఆటపాటలతో విద్యను అభ్యసించేలా చేయడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. జిల్లాను 'బాల కార్మిక రహిత జిల్లా'గా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించాలన్నారు. తల్లిదండ్రులు సమాజంలో బాల కార్మికత్వానికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించాలని, చట్టాలను కఠినంగా అమలు చేయడమే కాకుండా, మానవీయ దృక్పథంతో స్పందించాలని, పాఠశాలలకు దూరంగా పిల్లలు ఎవరూ ఉండరాదన్నారు. బాల్యాన్ని పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని, సంబంధిత శాఖలు, యంత్రాంగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులపై అవగాహన కొరకు ర్యాలీలు చేపట్టాలని, అధికారులతో చర్చా వేదికలు ఏర్పాటు చేయాలని, బాల కార్మికుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ ,జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న , బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, స్కోప్ ఎన్జీవో కోఆర్డినేటర్ మనోజ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం...నమ్మకం ఉంచి పిల్లలను పంపాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి ఫలితాలు

-బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలో మూతపడిన పాఠశాలను పునః ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలోని ఓబుల్ రావు బంజర గ్రామంలో గతంలో మూతబడిన ప్రాథమిక పాఠశాలను గ్రామ ప్రజలు తల్లిదండ్రుల సమక్షంలో పండుగ వాతావరణంలో బడి పిల్లలతో కలిసి జిల్లా కలెక్టర్ పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రైవేట్ కంటే మెరుగ్గా ఇక్కడ విద్య అందిస్తున్నామని అన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. డబ్బులు చెల్లించినప్పటికీ ప్రైవేటు వ్యవస్థలో నాణ్యమైన విద్య లభించడం లేదని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు దక్కాలని దీనికి విద్య ఒకటే మార్గమని అన్నారు. ఖమ్మం జిల్లాలో 1500 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వీటిలో మూతబడిన పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన ఆంగ్ల భాష విద్య అందిస్తామని దీని కోసం అవసరమైన శిక్షణ ఉపాధ్యాయు లకు అందించామని అన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో వారం రోజులలో ప్రహరీ గోడ టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మన పూర్వీకులు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉంటే ప్రైవేట్ పాఠశాలల్లో ఆ సంఖ్య కేవలం 91 శాతం అని ప్రైవేట్ కంటే మెరుగ్గా ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నాయని కలెక్టర్ గుర్తుచేశారు. మన దగ్గర నాణ్యమైన అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఒక సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని వారిలో స్పష్టమైన మార్పు కనిపించని పక్షంలో మళ్ళీ ప్రైవేట్ కు పంపాలని ఒకసారి ప్రభుత్వ పాఠశాలలకు అవకాశం కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కల్లూరు మండలంలో మూతబడి పునః ప్రారంభించుకున్న పాయాపూర్ లక్ష్మీపురం ఓబుల్ రావు బంజారా పాఠశాలల రినోవేషన్ కోసం 10 లక్షల రూపాయల చెక్కును కల్లూరు ఆర్డీవోకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్ పాఠ్య పుస్తకాలు పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ కల్లూరు ఆర్డీఓ ఎల్ రాజేందర్ ఎంపీడీఓ ఎంఈఓ పి నివేదిత సిడిపిఓ సిహెచ్ నిర్మలా జ్యోతి సూపర్వైజర్ సుజాత అంగన్వాడీ టీచర్ ఐ వరలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే



తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఫాతిమా స్కూల్ సమీపంలో బుధవారం నాడు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వినియోగదారుడు ఎలక్ట్రికల్ వాహనాలను ఉపయోగించి ఇంధన పొదుపును పాటించాలని కోరారు భవిష్యత్ తరాలకు ఎలక్ట్రికల్ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ , పిఎసిఎస్ సహకార బ్యాంక్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ చాగంటి అనసూయ రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, మున్సిపల్ అధ్యక్షుడు పేరాల వీరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, ప్రెస్ ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, వంగాల డానియల్, ఎర్ర నరేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ప్రమాదవశాత్తూ జారిపడి గాయపడి యశోద ఆసుపత్రి (సోమాజిగూడ)లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ తాతా మధు మాజీ ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కూడా



ఉన్నారు. ఈ సందర్భంగా పల్లా ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎంపీ నామ అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. పల్లాను పరామర్శించిన వారిలో ఏనుగుల రాకేష్‌రెడ్డి తాళ్లూరి జీవన్‌కుమార్ మాజీ జడ్పీటీసీలు ఇంటూరి శేఖర్ వరప్రసాద్ బీఆర్ఎస్ నాయకులు మల్లిడి వెంకన్న తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కొరకు పోరాడుతున్నా దళిత ఎమ్మెల్యేపై ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు

## మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్ నాయక్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు దళితుడు ను చూసి ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్, గుండెపూరి మాజీ ఎంపిటిసి ధరావతు జుమ్మిలాల్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో నిత్యం ప్రజా సమస్యల కొరకు, తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ఎమ్మెల్యే మందుల సామేలును బ్లాక్ మెయిల్ చేయాలని కొంతమంది కుట్రలు కొనసాగిస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక ఎడిటింగ్ వీడియో మార్ఫింగ్ చేసి, ప్రజాదరణ చూరాగొంటున్నా ప్రజా అభిమాని, మచ్చలేని మహా నాయకూని పై కుట్ర బుద్ధితో ప్రజలలో అభాస పాలు చేయాలనే వక్ర బుద్ధితో దొంగ వీడియోలు సృష్టించారని తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుండి 40 సంవత్సరాలుగా ప్రజా సేవే లక్ష్యంగా తెలంగాణ తల్లి తాండ్లటను చూసి, తెలంగాణ ప్రజల బానిస సంకెళ్లు తెంచడానికి, స్వరాష్ట్ర సాధన కొరకు ముందుండి కలబడి నిలబడి పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించడం కొరకు నిస్వార్థంగా నిజాయితీగా పనిచేసిన దళిత బిడ్డ ఎమ్మెల్యే మందుల సామెలు అని కొనియాడారు. కల్పిత వీడియోలు సృష్టించడం కాదు ఎమ్మెల్యే ఎక్కడ అవినీతి చేసినారో కుట్ర దారులు నిరూపించాలని దానికి బహిరంగ చర్చకు సిద్ధమేనని సవాల్ విసిరారు. ప్రత్యర్థులు, కుట్ర దారులు, ఎవరైనా నమ్మక ద్రోహులు ఉంటే ఎన్ని కుట్రలు చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్ ను ప్రజలలో అబసుపాలు చేయాలని కోటి ప్రయత్నాలు చేసినా సామెల్ ను ఏమీ చేయలేరని అన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో పొల్లు పొల్లు, పొట్టు పొట్టు రాష్ట్రంలోని కనివిని ఎరగని రీతిలో 51 వేల ఓట్ల మెజార్టీ తో గెలిచిన ప్రజా నాయకుడి పై నిందలు వేస్తున్న వారు ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధి కొరకు కొన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుస్తుంటే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక దళిత ఎమ్మెల్యేగా, ప్రజా ఉద్యమ నాయకుడిగా పేరు ప్రతిష్టలు గవించాబడి రాష్ట్ర రాజకీయాలలో ఉక్కు క్రమశిక్షణ కలిగిన,ఒక కమిటి మెంట్ గల ఎమ్మెల్యే మందుల సామెల్ అని కొనియాడారు. దేశంలో, రాష్ట్రంలో లిక్కర్ మాఫియా లో కోట్లాది రూపాయలు తీసుకొని జైల్ ల్లో మగ్గిన ఎంతోమంది అవినీతి తిమింగలాల ను విమర్శించక, ఒక నిజాయితీకి నిలువుటద్దం అయిన మన ఎమ్మెల్యే మందుల సామేలు వైన్స్ షాపుల చందాలు అడిగినట్లుగా ఎడిటింగ్ వీడియోను చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ని కలిసిన ఆనంద్ కాలని అసోసియేషన్ సభ్యులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ కొండాపూర్ డివిజన్ కొండాపూర్ పోలీస్ 8వబెటాలియన్ హెచ్ పి పెట్రోల్ పంప్ నుండిఆనంద్ నగర్ కాలనీలోనెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆనంద్ నగర్ కాలని అసోసియేషన్ సభ్యులు గురువారంపీఏసీచైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడిగాంధీని వారినివాసంలో కలిసికాలనీలో విధికరెంట్ స్తంబలనువెలగని వీధిదీపాలను తొలగించివాటి ప్లేస్ లోకొత్తవీధి దీపాలుఏర్పాటు చేయించాలని తెలియజేశారు కాలనీలోనీళ్ల సమస్య ఎక్కువగా ఉంది అనితెలియజేసిన ఆనంద్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు దీనిపైపిఏ సిచైర్మన్ ఆరెకపూడి గాంధీసానుకూలం గాస్పందించికాలనీలో నెలకొన్న సమస్యలపై త్వరలో నేను పర్యటిస్తానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆనంద్ నగర్ కాలనీవాసులు అసోసియేషన్ సభ్యులుత దితరులుపాల్గొన్నారు.

# .ఆయిల్ ఫాం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కలెక్టర్,ఎమ్మెల్యే

**వరంగల్,అక్షిత బ్యూరో:**

బుదవారం ఆయిల్ పామ్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనర్సంపేట డివిజన్ పరిధిలో ఆయిల్ ఫాం సాగు చేసిన రైతుల కాపుదశకు వచ్చిన వాటి నుండి సేకరించిన గెలలను రైతులు విక్రయించడం కొరకు ఆయిల్పాం కంపెనీ తరపున కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట డివిజన్లో ప్రారంభించు కోవడం జరిగిందని, ఇప్పటివరకు సాగు చేసినటువంటి ఆయిల్ ఫామ్ యొక్క సాగు 6000 ఎకరాల వరకు ఉందని, ఇంకా రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు. మార్కెట్ సమస్య, దళారుల సమస్య, కోతుల సమస్య, ధరల సమస్య లేనటువంటి పంట ఆయిల్ పామ్ దీనికి రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెద్ద రైతులు ఎత్తున సాగు చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూప్రతి ఏడాది స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా రైతులు ప్రత్నామయ పంటలపై దృష్టి సారించాలన్నారు. ఆయిల్ ఫామ్ పండించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందిన రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ రామ్ చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జిఎం నారాయణ, డిహెచ్ఎస్ వో జి అనసూయ, ఉద్యాన అధికారులు జ్యోతి తిరుపతి రాకేష్ మరియు రైతులు పాల్గొన్నారు.



# అనుమతి లేని పాఠశాలలను రద్దు చేయాలి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

అనుమతి లేని పాఠశాలను వెంటనే రద్దు చేయాలి టీజీవీపీ స్టేట్కోఆర్డినేటర్ కోఆర్డినేటర్ హరీష్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతోమాట్లాడుతూ బస్సు ఫిట్నెస్, మరియు ఫైర్ సేఫ్టీ, పాఠశాల కూ గ్రౌండ్ , లేకుంకోన అనుమతులు తెచ్చుకొని పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతా ఉంది వెంటనే పాఠశాల లు గుర్తించి రద్దు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున దర్నా చేస్తామని హెచ్చరించడం జరిగింది పాఠశాలల్లో ప్రారంభం కాకముందే పెద్ద ఎత్తున పాఠ్య పుస్తకాలు కూడా తెచ్చుకొని పాఠశాలలో పెట్టుకోవడం జరిగింది స్థానిక ఎం ఈ ఓ స్పందించి సీజ్ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవీన్, వేణు, పాల్గొన్నారు.



# రోబోటిక్ సర్జరీలలో సరికొత్త మైలురాయి సాధించిన మెడికవర్ హాస్పిటల్స్..

**– 6 నెలల్లో 500 కు పైగా విజయవంతమైన ఆపరేషన్ల నిర్వాహణ**

**– క్యాన్సర్, జనరల్ సర్జరీలు, యూరాలజీ, గైనకాలజీ మరియు గ్యాస్ట్రోఎంటరాలజీ వంటి పలు విభాగాలలో వేగవంతమైన రికవరీ, తక్కువ నొప్పి: మెడికవర్ రోబోటిక్ సర్జరీల ప్రత్యేకత,**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

రోగి-కేంద్రీకృత సంరక్షణలో గణనీయమైన ముందడుగు వేస్తూ, మెడికవర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీలోని రోబోటిక్ సర్జరీ యూనిట్, 15 మంది నిపుణులైన సర్జన్ల బృందం నేతృత్వంలో ఆరు నెలల వ్యవధిలో 500కి పైగా రోబోటిక్-అసిస్టెడ్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించిందనీ వైద్యులు తెలిపారు. ఈ విజయంపై మెడికవర్ హాస్పిటల్స్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ మాట్లాడుతూ: "మెడికవర్ వద్ద, మేము సాంకేతికతను మానవ సంరక్షణకు ప్రత్యామ్నాయంగా కాకుండా, దానిని విస్తరించడానికి ఒక సాధనంగా చూస్తామన్నారు. ప్రతి రోగి సురక్షితమైన, కనిష్టంగా ఇన్వాసివ్ విధానాలు, ప్రారంభ మొబిలైజేషన్ మరియు మెరుగైన జీవన నాణ్యత నుండి ప్రయోజనం పొందేలా చూసుకోవడంపై మా దృష్టి ఉందనీ తెలిపారు. ఈ అద్భుతమైన విజయంలో పాలుపంచుకున్న ప్రముఖ సర్జన్లలో యురాలజీ డాక్టర్లు ఏ.వి. రవికుమార్, డాక్టర్ కె.వి.ఆర్. ప్రసాద్, జనరల్ సర్జన్లు డాక్టర్ వెంకట్ పవన్, డాక్టర్ శరత్ చంద్ర కౌశిక్, సర్జికల్ అంకలాజిస్ట్ డాక్టర్లు రవిచందర్, డాక్టర్ అజయ్ వరుణ్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్లు రాధిక, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ పేరం పృథ్వీ, యురాలజిస్ట్ డాక్టర్ కౌశిక్ శర్మ, మరియు సర్జికల్ గాస్ట్రోఎంటరోలాజిస్ట్ డాక్టర్ శ్రీమన్ నారాయణ లు ఉన్నారనీ తెలిపారు. డాక్టర్ ఏ.వి. రవికుమార్, యూరాలజిస్ట్ మాట్లాడుతూ, "రోబోటిక్ సర్జరీ యూరాలజీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. ఇది మాకు అత్యంత ఖచ్చితత్వంతో సంక్లిష్టమైన విధానాలను నిర్వహించడానికి సహాయపడుతుందనీ,, రోగులకు తక్కువ రక్తస్రావం, తక్కువ నొప్పి మరియు వేగవంతమైన కోలుకోవడం అందిస్తుందన్నారు. డాక్టర్ రవిచందర్, సర్జికల్ ఆంకాలజిస్ట్, తమ అనుభవాన్ని పంచుకుంటూ, "ఆంకాలజీలో, ఖచ్చితత్వం అత్యంత కీలకం. రోబోటిక్ వ్యవస్థ కణితులను అత్యంత ఖచ్చితత్వంతో తొలగించడానికి మాకు వీలు కల్పిస్తుంది, ఆరోగ్యకరమైన కణజాలానికి నష్టాన్ని తగ్గిస్తుంది మరియు రోగికి మెరుగైన క్యాన్సర్ నియంత్రణను అందిస్తుందనీ తెలిపారు. డాక్టర్ వెంకట్ పవన్ మాట్లాడుతూ, "రోబోటిక్ సర్జరీ రోగుల రికవరీ అనుభవాన్ని నిజంగా పునర్నిర్వచించిందనీ, తక్కువ ఆసుపత్రి బస మరియు సాధారణ కార్యకలాపాలకు వేగంగా తిరిగి రావడం అనేది రోగులకు మరియు వారి కుటుంబాలకు అపారమైన ప్రయోజనం కలుగుతుందన్నారు. యూరాలజీ, గైనకాలజీ, ఆంకాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ మరియు జనరల్ సర్జరీ వంటి అనేక ప్రత్యేకతలలో సంక్లిష్టమైన విధానాలను అభివృద్ధి చేయడంలో రోబోటిక్ సర్జరీ యూనిట్ కీలక పాత్ర పోషించింది. మెరుగైన ఖచ్చితత్వం మరియు తగ్గిన రికవరీ సమయాలతో, రోబోటిక్ సహాయం యొక్క ఏకీకరణ శస్త్రచికిత్సను తక్కువ భయానకంగా మరియు మరింత నయం-కేంద్రీకృతంగా చేసిందన్నారు. మెడికవర్ యొక్క నైపుణ్యం కలిగిన మరియు



సానుభూతిగల సర్జన్ల బృందం ఆవిష్కరణను సమగ్రతతో కలిపి, క్లినికల్ విజయం కంటే జీవన నాణ్యత, చలనశీలత మరియు శ్రేయస్సును పునరుద్ధరించే ఫలితాలను అందించే మిషన్‌ను కొనసాగిస్తోందనీ పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ భారతదేశంలోని ప్రముఖ మల్టీ-స్పెషాలిటీ హెల్త్‌కేర్ ప్రొవైడర్లలో ఒకటి, 16 నగరాల్లో బలమైన ఉనికిని కలిగి ఉంది. హైటెక్ సిటీలోని రోబోటిక్ సర్జరీ యూనిట్ మా అభివృద్ధి చెందుతున్న సంరక్షణ ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుందనీ, ఇక్కడ అధునాతన సాంకేతికత మానవ నయం చేసే స్ఫూర్తిని కలుస్తుందనీ యాజమాన్యం తెలిపింది.




# దళిత ఎమ్మెల్యే మందుల సామేలుపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి

**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి:**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అంటే గిట్టని కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సోషల్ మీడియాలో దళిత ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. గతంలో మాట్లాడిన వీడియోను వెలికి తీసి తను మాట్లాడకున్న మాట్లాడినట్లు మార్ఫింగ్ చేసి ఎమ్మెల్యే మందుల సామేలుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే ను మర్యాదపూర్వ కలిసి దొంగచాటుగా వీడియో తీసి దాన్ని తప్పుగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు.

**ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..**

ఎమ్మెల్యే మందుల సామేలుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు గుండాల మండలం రామారం గ్రామానికి చెందిన రంగయ్య గౌడ్, తిరుమలగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా నాని, శంకు యాదవ్, శాలిగౌరారం మండలం ఉట్కూరు గ్రామానికి చెందిన ఐ మీడియా వేముల పాండు, తుంగతుర్తి మండలం అన్నారం గ్రామానికి చెందిన ఎండి మాజిక్ బద్దం నాగార్జున రెడ్డి లపై కేసు నమోదు చేసి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షుడు



మేకల పవన్, కాంగ్రెస్ నాయకులు బాలెంల మహేందర్, మందుల సోమన్న లు స్థానిక అడ్డగూడూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకట్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పాశం సత్యనారాయణ, ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్ , గోలి రాంరెడ్డి,డప్పు వెంకన్న, ప్రశాంత్, నిఖిల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాదాపూర్ డివిజన్ లో ముందుస్తు దోమల నివారణసదస్సు.

**మాదాపూర్ అక్షిత ప్రతినిధి..**

మాదాపూర్ 107 డివిజన్ కాకతీయ హిల్స్, గుట్టల బేగంపేట లో వర్షకాలం కారణంగా ముందుస్తు శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. వర్ష కాలం నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండటం వలన దోమలు ఉత్పత్తి అయి అవి పెరిగి ప్రజల ను కుట్టి అనారోగ్య కారకాలుగా తయారు కాకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి నిల్వలు, పాత నీటిని పారబోసి ఎప్పటికీ తొట్టెలో నీరు పరిశుభ్రంగా ఉంచుకోవడం , పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఎ ఎస్ అజారుద్దీన్, పారిశుధ్య సిబ్బంది అంకయ్య పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి :**

అడ్డగూడూర్ మండలంలో ని ఎంపీడీవో కార్యాలయంలో 17 గ్రామాలలో నాల్గవ విడత సామాజిక తనిఖీ ఉపాధి హామీ పనుల్లో చేపట్టిన వివిధ బిల్లులను డి ఆర్ డి ఓ నాగిరెడ్డి , అడిషనల్ డి ఆర్ డి ఓ నవీన్ , విజిలెన్స్ అధికారి ఉపేందర్, అసిస్టెంట్ విజిలెన్సీ మేనేజర్ ఆదిత్య బుధవారం తనిఖీ చేశారు. 17 గ్రామాల గ్రామస్థాయి ఆడిట్ నివేదిక ను సామాజిక తనిఖీ డి ఆర్ పి లు ప్రజా వేదికలో సమర్పించడం జరిగింది. పనుల నిర్వహణ లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, ప్రిసైడింగ్ అధికారి సూచించడం జరిగింది. పనుల నిర్వహణలో జరిగిన తప్పిదాల వలన టి ఏ లకు రూ.4426/–, సి ఓ లకు 1930/–, రూ. కార్యదర్శులకు లకు 32326/–, ఏ పీ ఓ కు 1000/– రికవరీ కి ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఏపీవో రవీందర్, ఎస్ఆర్పి నరసయ్య, టిఏ లు,సిఓలు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సాయి ఠాకూర్ విజయం మిర్యాలగూడకు కీర్తి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు బాణవత్ స్కైలాబ్కుమారుడు బాణవత్ సాయి ఠాగూర్ఐఐటి ఓపెన్ క్యాటగిరీలో ఆల్ ఇండియా 29వ ర్యాంక్ సాధించిన సందర్భంగా బుధవారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ ఆర్ ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ విద్యార్థి ఇంటికి వెళ్లి వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సాయి ఠాకూర్ సాధించిన ఘనత మిర్యాలగూడకు గర్వకారణమని ఎంతో మంది యువతకు ఆదర్శమని అన్నారు. అతని వెన్నంటీ ఉండి నడిపించిన కుటుంబ సభ్యులను అభినందించారు. ఇంకా ఉన్నత స్థానాలకు చేరాలని వారికి ప్రభుత్వం, తమ నుంచి ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేర్చడం నా అదృష్టం

## ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వస్తుంది ఎవరు మనస్థాపం చెందోద్దు

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**



పేదల సొంతింటి కల నెరవేర్చే బాధ్యత నాకు దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలోని అయన నివాసంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై దేవరకొండ నియో జకవర్గ ఎంపీడీఓలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ తొలి విడతలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు ఇప్పటికే అందజేశామని అన్నారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదళ్లకు ఇవ్వడం జరిగిందని మిగతా రెండు, మూడు,నాలుగు విడుతల్లో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఇల్లు రాలేదని ఎవరు కూడా మనస్తాపం చందొద్దని ప్రతి నిరుపేద కుటుంబానికి వచ్చే విడుతల్లో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఆయన అన్నారు.గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపే సరికొత్త పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు అని పేర్కొన్నారు.భూ యాజమాన్యపు హక్కులు కల్పించే ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కింద నియోజక వర్గంలో 93 మంది లబ్దిదారులకు మంజూరు చేసామని ఆయన అన్నారు.ప్రతి రైతుకు సోలార్ పంపుసెట్టు ఇవ్వడం ద్వారా విద్యుత్ అవసరం లేకుండా స్వయంగా ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇందిర సౌర గిరి జల వికాసం తీసుకోవచ్చాం అని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ డి ఈ నాగేందర్, డిటీడీఓ ఛత్రు నాయక్, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓలు,ఏఈ లు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికీ పట్టాలు మంజూరు చేయాలి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

అర్హులైన రైతులందరికీ పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అధికారులను కోరారు. బుధవారం చేర్యాల పట్టణంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ దిలీప్ నాయక్ కు సిపిఐ నాయకులు మెమోరాండం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా వేలాది మంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న నేపద్యంలో నేడు జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న ప్రతీ రైతు సమస్యను పరిశీలించి రైతులకు పట్టా దార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. రైతులు భూ స్వాముల వద్ద కొనుగోలు చేసి సాదా బైనామ కాగితలతో కబ్జాలో ఉంటూ పంటలు పండించుకుంటున్న వారికి, ప్రభుత్వం గతంలో నిరుపేదలకు పంపిణీ చేసిన భూముల్లో పట్టాలు లభించని రైతులకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని, అలాగే పాత పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉండి కబ్జాలో ఉన్న రైతుల భూములకు కబ్జా పంచనామా నిర్వహించి పట్టాలు ఇవ్వాలని, గతంలో ధరణి ద్వారా వచ్చిన భూ సమస్యలను, కోర్టు పరిదిలో ఉన్న సమస్యలను ఇరువురు రైతుల ఏకాభిప్రాయం మేరకు పట్టాలు మార్పిడి చేసుకునే విధంగా చూడాలన్నారు. గతంలో రైతులు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కలిగి ఉండి మ్యూటేషన్ కాకుండా పిండిగ్ లో ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామగల్ల నరేష్, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కౌన్సిల్ సభ్యులు గజ్జల సురేందర్,కందూరి నాగరాజు, గోమవరపు నరసయ్య, అందే యాదవ్వ, రైతులు పాల్గొన్నారు.

